teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## మహిళల ఆసియాకప్ టీ20 టోర్నీలో భారత్ జోరు

### వరుస విజయాలతో ఫైనల్ కు చేరుకున్న టీమిండియా




.. వివరాలు 2లో

ములుగు | సంపుటి : 03 | సంచిక : 94 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 27 జూలై 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




## స్పీకర్ విషయంలో కోర్టులు జోక్యం చేసుకోరాదు

**దానం, కడియం తరపున న్యాయవాదుల వాదనలు**

**తదుపరి విచారణ ఈ నెల 30కి వాయిదా**

హైదరాబాద్, జులై 26 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ లో చేరిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్ పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ విషయంలో కోర్టులు జోక్యం చేసుకోరాదని దానం, కడియం తరపున న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పుల ను లాయర్ మయూర్ రెడ్డి చదివి వినిపించారు. వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణ ఈ నెల 30వ తేదీకి వాయిదా వేసింది. కాగా ఈ పిటిషన్ పై నిన్నటి విచారణ సందర్భంగా ఎమ్మెల్యేలపై అనర్హత కు సంబంధించి స్పీకర్ నిర్ణయం తర్వాతే కోర్టులకు సమీక్షించే అధికారం ఉంటుందని ఏజీ నిన్న హైకోర్టుకు నివేదిక ఇచ్చిన సంగతి తెలిసిందే.



## స్థానిక ఎన్నికల నిర్వహణ ఆటంకాలపై

# ముఖ్యమంత్రి ఆరా

**ఎన్నికల నిర్వహణ చర్యలకై అధికారులకు ఆదేశాలు**

**రిజర్వేషన్లపై బీసీ కమిషన్ నివేదిక సమర్పించాలి స్పష్టం**

**అవసరమైన కార్యాచరణపై సచివాలయంలో సీఎం సమీక్షా**




హైదరాబాద్, జులై 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సాధ్యమైనంత తొందరగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రిజర్వేషన్లకు సంబంధించి బీసీ కమిషన్ కూడా నిర్దిష్ట గడువులోగా నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు

మిగతా 2 లో



## వట్టినాగులపల్లిలో ఫైర్‌మెన్‌ల పాసింగ్ ఔట్ పరేడ్

**చీఫ్ గెస్ట్‌గా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి**

**మరో 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న సీఎం**



**మరో 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వట్టినాగులపల్లిలో ఫైర్ మెన్ ల పాసింగ్ ఔట్ పరేడ్ కు చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు రేవంత్. 483 మంది ఫైర్ మెన్ అభ్యర్థులకు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ యువత ఆకాంక్షలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కొలువుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిందన్నారు.**

హైదరాబాద్, జులై 26 (తీన్మార్ న్యూస్): గడిచిన పదేళ్లలో ఉద్యోగాల కోసం యువత ఎదురు చూసిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 31 వేల మందికి నియామక పత్రాలిచ్చాం మరో 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు రేవంత్. ఏ విపత్తు జరిగినా ముందుండేది ఫైర్ సిబ్బందేనన్నారు సీఎం రేవంత్. విద్య,వ్యవసాయం,యువతకు బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించామని చెప్పారు. అన్నదాతకు మరింత

మిగతా 2 లో



## సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ ఫైర్

**మైనార్టీలకే పండుగలా.. హిందువులకు పండుగలు లేవా**

**మైనార్టీల పండుగలకు రూ.33 కోట్లు కేటాయించడంపై విమర్శలు**

**మీరంతా నై తెలంగాణ.. మేమంతా జై తెలంగాణ బ్యాచ్**

.. వివరాలు 2లో



## ఎంపీ ఎన్నికల్లో కేసీఆర్ ను ప్రజలు చీల్చి చండాడారు

**శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి**


**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వాఖ్యలు**

తెలంగాణ బ్యూరో, జులై 26 (తీన్మార్ న్యూస్): కేసీఆర్ ను ప్రజలు చీల్చి చండాడారని మంత్రి కోమటిరెడ్డి వెంటకట్ రెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని విమర్శించారు. ఆ స్థానంలో ఎవరున్నా

మిగతా 2 లో

## రుణమాఫీ ఏమోగాని.. మిగిలిన వడ్డీకి కొత్త అప్పులు






**7నెలల తర్వాత రుణ మాఫీతో రైతులకు కొత్త సమస్య**

**7నెలల వడ్డీ చెల్లిస్తేనే మాఫీ చేస్తామమంటున్న బ్యాంకర్లు**

**డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని ప్రభుత్వంమే భరించాలి**

**రైతు రుణమాఫీపై ట్విట్టర్ వేదికగా హరీష్ రావు ట్వీట్**

.. వివరాలు 2లో



## గోదావరి నదికి ప్రత్యేక పూజలు చేసిన కేటీఆర్

**బీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో లోయర్ మానేరు డ్యామ్ సందర్శన**

జయశంకర్ భూపాలపల్లి, జులై 26 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శనలో భాగంగా గోదావరి నదికి ప్రత్యేక పూజలు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. టెంకాయ కొట్టి, నదీమతల్లికి పసుపు, కుంకుమ, పూలు సమర్పించారు. జల వనరులను జల దేవతలుగా పరిగణించిన ప్రాంతం సస్యశ్యామలం

మిగతా 2 లో

## అక్టోబర్ నుండి ఇన్కమ్ టాక్స్ రిటర్న్‌లకు ఆధార్ తప్పనిసరి




**అక్టోబర్ నుండి, పాన్ దరఖాస్తు లేదా ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేయడానికి ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ నంబర్ చెల్లుబాటు కాదు. ఇప్పుడు దీనికి ఆధార్ నంబర్ మాత్రమే ఇవ్వాలి. ఎన్‌రోల్‌మెంట్ నంబర్ ఆధారంగా పాన్ చేసే సదుపాయం 2017 నుండి అమలులో ఉంది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడి నుండి ఒకటి కంటే ఎక్కువ పాన్‌లను రూపొందించే అవకాశం ఉందనీ, అందుకే ఆ విధానాన్ని నిలిపివేస్తున్నామనీ ప్రభుత్వం చెప్పింది.**

న్యూ ఢిల్లీ, జులై 26 (తీన్మార్ న్యూస్): ఆధార్ సంఖ్య కవరేజీ గణనీయంగా పెరిగిందని దాదాపు భారతదేశంలోని ప్రజలందరికీ ఆధార్ నెంబర్ లభించిందని ప్రభుత్వం నమ్ముతోంది. దీంతో ఐటీ రిటర్న్స్ కోసం తప్పనిసరిగా ఆధార్ నెంబర్ మాత్రమే ఇవ్వాలని స్పష్టం చేసింది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడి అనేది ఆధార్ నంబర్ నుండి

మిగతా 2 లో




## మోదీ అధ్యక్షత నీతి ఆయోగ్ 9వ పాలక మండలి సమావేశం

న్యూ ఢిల్లీ, జులై 26 (తీన్మార్ న్యూస్): న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో శుక్రవారం నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షత వహించనున్నారు. ఈ సంవత్సరం సమావేశం యొక్క థీమ్ విక్షిత్ భారత్‌ఏ2047, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంపై కేంద్ర దృష్టి సారించింది. విక్షిత్ భారత్‌పై విజన్ డాక్యుమెంట్‌కు సంబంధించిన అప్రోచ్ పేపర్‌పై సమావేశంలో చర్చించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య భాగస్వామ్య పాలన మరియు సహకారాన్ని పెంపొందించడం, గ్రామీణ మరియు పట్టణ ప్రజల

మిగతా 2 లో

## ఇంజినీరింగ్‌లో అందుబాటులోకి రానున్న మరో 9వేల సీట్లు

**కొత్త సీట్లకు పర్మిషన్ ఇవ్వనున్న రాష్ట్ర విద్యాశాఖ**

**ప్రారంభమైన రెండో విడత కౌన్సెలింగ్**



తెలంగాణ బ్యూరో, జులై 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కొత్తగా మరో 9 వేల ఇంజినీరింగ్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. శుక్రవారం నుంచి రెండో విడత కౌన్సెలింగ్ ప్రారంభమైంది. 27,28వ తేదీల్లో వెబ్ ఆప్షన్లు ఎంచుకునే ప్రక్రియ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం లేదా శనివారం ఉదయం కొత్త సీట్లకు రాష్ట్ర విద్యాశాఖ పర్మిషన్ ఇవ్వనుంది. డిమాండ్ లేని బ్రాంచీల స్థానంలో సీఎస్ఈ తదితర బ్రాంచీల

మిగతా 2 లో



## రద్దుకానున్న శాతవాహన, గోల్కొండ ఎక్స్ ప్రెస్ రైళ్లు

**ఆగస్టు 5 నుంచి 10 వరకు రద్దు చేసినట్లు ప్రకటన విడుదల**

తెలంగాణ బ్యూరో, జులై 26 (తీన్మార్ న్యూస్): ప్రయాణికులకు రైల్వే శాఖ బిగ్ అలర్ట్ ఇచ్చింది. సికింద్రాబాద్–విజయవాడల మధ్య నడిచే శాతవాహన ఎక్స్ ప్రెస్, సికింద్రాబాద్–గుంటూరు మధ్య నడిచే గోల్కొండ ఎక్స్ ప్రెస్ లను ఆగస్టు 5 నుంచి 10 వరకు రద్దు చేసినట్లు ప్రకటించింది. వీటితో పాటు పలు రైళ్ల సేవలను నిర్మాణ, నిర్వహణ పనుల కారణంగా

మిగతా 2 లో

# ఎల్ఆర్ఎస్ అమలుకు సిద్ధమవుతోన్న ప్రభుత్వం

**ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో సమీక్షా**

**సిబ్బంది కొరత ఉంటే డిప్యుటేషన్ తీసుకోవాలంటూ సూచనలు**



హైదరాబాద్, జులై 26 (తీన్మార్ న్యూస్): ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యంత పటిష్టంగా లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)ను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. అందులో భాగంగా శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన కార్యాలయలంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేంశంలోనే ఎల్ఆర్ఎస్ విధివిధానాలపై పూర్తి స్థాయిలో కసరత్తు నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు భట్టి విక్రమార్క సూచించారు. ఎల్ఆర్ఎస్ అనుమతుల కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులు వీలైనంత వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచన చేశారు. ఇందు కోసం 33 జిల్లాల్లో ప్రత్యేకంగా టీములను రూపొందించుకోవాలని ఆయన చెప్పారు. సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్ తీసుకోవాలని సూంచారు. ఈ సమీక్షలో ఫైనాన్స్ చీఫ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు, ల్యాండ్ అండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సెక్రెటరీ జ్యోతి బుద్ద ప్రకాష్, జీహెచ్ఎంసీ కమిషనర్ కాట అమ్రపాలి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టినాగులపల్లిలో ఫైర్ మెన్‌ల పాసింగ్ ఔట్ పరేడ్

మొదటి పేజీ తరువాయి

అందగా ఉండాలని బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విద్య, వైద్యం, ఇరిగేషన్ కోసం ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతం ఎపుడు వస్తుందో తెలియకపోయేది. ఇపుడు ప్రతి నెల ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతం ఇస్తున్నామని చెప్పారు. కొలువుల కోసం నిరుద్యోగులు ఆందోళన చేయాల్సిన అవసరం లేదన్నారు రేవంత్. ఏ ఇబ్బంది ఉన్నా మంత్రులు, ఉన్నతాధికారులను ఎప్పుడైనా కలవొచ్చని చెప్పారు రేవంత్.

# సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ రఘునందన్ రావు ఫైర్

తెలంగాణ బ్యూరో, జులై 26 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డిపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. మైనార్టీల పండుగలకు రూ.33 కోట్లు కేటాయించారని మరి తెలంగాణలో హిందువులు, హిందూ పండుగలు లేవా అని ప్రశ్నించారు. ఇదేనా సెక్యులరిజం అంటే అని ఫైర్ అయ్యారు. కేంద్ర బడ్జెట్‌పై సీఎం, డిప్యూటీ సీఎం కేంద్ర బడ్జెట్‌పై అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. మూసీ ప్రక్షాళను నిధులు ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని మరి డీపీఆర్‌ను కేంద్రానికి ఇచ్చారా అని ప్రశ్నించారు. ఫసల్ భీమా యోజనలో చేరతామని భట్టి చెప్పారని మరి ఈ స్కీమ్ కేంద్రానికి కాదా అని క్వశ్చన్ చేశారు. కేసీఆర్ సీఎంగా ఉంటే గజ్వేల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వస్తుందని రేవంత్ రెడ్డి సీఎం అయితే కొడంగల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పడిందన్నారు. మరి రాష్ట్రంలోని మిగతా 118 నియోజకవర్గాలు మీకు కనిపించలేదా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తోలు గుడ్డు పెట్టిన కేటీఆర్, గాడిద గుడ్డు అంటున్నారని సెటైర్లు వేశారు. 33 జిల్లా పేర్లను బడ్జెట్‌లో చదవని మీరు కొడంగల్ డెవలప్ మెంట్ అథారిటీ పెట్టినట్లు మిగతా పట్టణాలకు పెట్టని మీరు మాట్లాడే హక్కు లేదన్నారు. మీరంతా నై తెలంగాణ బ్యాచ్ అని మేమంతా జై తెలంగాణ బ్యాచ్ అన్నారు.

# మోదీ అధ్యక్షత నీతి ఆయోగ్ 9వ పాలక మండలి సమావేశం

మొదటి పేజీ తరువాయి

జీవన నాణ్యతను పెంపొందించడం కోసం పాలక మండలి సమావేశం లక్ష్యంగా పెట్టుకుందని నీతి ఆయోగ్ పేర్కొంది. ఈ సమావేశంలో విక్షిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో రాష్ట్రాల పాత్రపై వివరణాత్మక చర్చలు కూడా జరుగుతాయి. స్థూల దేశీయోత్పత్తి, జీడిపి ఐదు ట్రిలియన్ యుఎస్ డాలర్‌లను దాటి 2047 నాటికి 30 ట్రిలియన్ యుఎస్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే ఆకాంక్షతో భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతి ఆయోగ్ పేర్కొంది. నీతి ఆయోగ్‌కి ప్రధానమంత్రి చైర్‌పర్సన్. ఇతర హాజరీలలో రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు మరియు లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులు ఎక్స్-అఫీషియో సభ్యులు మరియు ప్రత్యేక ఆహ్వానితులు మరియు నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ మరియు సభ్యులు ఉంటారు.

# రద్దుకానున్న శాతవాహన, గోల్కొండ ఎక్స్ ప్రెస్ రైళ్లు

మొదటి పేజీ తరువాయి



రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. విజయవాడ డివిజన్ పరిధిలో మూడో లైన్, సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలోని దౌండ్ మార్గంలో పనుల కారణంగా రైళ్లను రద్దు చేస్తున్నట్లు అనౌన్స్ చేసింది. ఈ రెండు రైళ్లతో పాటు సికింద్రాబాద్-పుణె మధ్య శతాబ్ది ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29, 31 తేదీల్లో రద్దు చేసినట్లు వెల్లడించింది. సికింద్రాబాద్-ముంబాయి మధ్య నడిచే దురంతో ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30న ముంబాయి-సింద్రాబాద్ మధ్య నడిచే ఏసీ దురంతో ఎక్స్‌ప్రెస్ ఈనెల 31న రద్దయింది. విజయవాడ-భద్రాచలం రోడ్, డోర్నకల్-విజయవాడ మధ్య రైళ్లు సైతం ఆగస్టు 5 నుంచి 10వ తేదీ వరకు రద్దయ్యాయి. కాగా ఆదిలాబాద్-తిరుపతి మధ్య కృష్ణా ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-తిరుపతి మధ్య నడిచే పద్మావతి ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-గూడురు మధ్య తిరిగే సింహపురి, హైదరాబాద్-షాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య తిరిగే గోదావరి రైళ్లను దారి మళ్లించనున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అనౌన్స్ చేసింది.

# స్థానిక ఎన్నికల నిర్వహణ ఆటంకాలపై ముఖ్యమంత్రి ఆరా

మొదటి పేజీ తరువాయి

ఎదురవుతున్న ఆటంకాలను ముఖ్యమంత్రి అధికారులను ఆరా తీశారు. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి కొత్త ఓటర్ల జాబితా రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందాల్సి ఉందని అధికారులు వివరించగా జాబితా రాగానే వెంటనే ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో పంచాయతీ సంస్థల ఎన్నికల నిర్వహణ, అవసరమైన కార్యాచరణపై ముఖ్యమంత్రి సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సమీక్షలో అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు ఇచ్చారు. కొత్త ఓటరు జాబితాను ఆగస్టు మొదటి వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా పూర్తయిన వెంటనే నిర్దిష్ట గడువులోగా రిపోర్ట్ ఇవ్వాలని బీసీ కమిషన్ కు సూచించారు. బీసీ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా పంచాయతీ ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. వీలైనంత త్వరగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు




# గోదావరి నదికి ప్రత్యేక పూజలు చేసిన కేటీఆర్



మొదటి పేజీ తరువాయి

అవుతుందన్నారు బీఆర్ఎస్ నేతలు. కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శనలో భాగంగా నిన్న తొలిరోజు కరీంనగర్‌లో లోయర్ మానేరు డ్యామ్ ని బీఆర్ఎస్ నేతలు సందర్శించారు. గోదావరి వరద ప్రవాహంతో కాళేశ్వరంపై వచ్చిన అనుమానాలన్నీ పటాపంచలయ్యాయని అన్నారు కేటీఆర్. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఈ వరదలు తుడిచిపెట్టేశాయన్నారు. ఇకనైనా రైతాంగానికి మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలని కాంగ్రెస్ కి హితవు పలికారు కేటీఆర్. ప్రాజెక్ట్ సందర్శన శుక్రవారం ఇందారం వద్ద నీటి ప్రవాహం లేకపోవడం వల్ల ఎండిపోయిన గోదావరి నదిని పరిశీలించారాయన. సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలసి ఆయన ఇందారం వద్దకు వచ్చారు. వర్షంలో, చలిగాలిలో కూడా బీఆర్ఎస్ బృందం ప్రాజెక్ట్ సందర్శన కొనసాగించడం విశేషం. ఇందారం అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం, కాళేశ్వరానికి బీఆర్ఎస్ నేతలు వచ్చారు. అక్కడి శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి వారిని నేతలు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. కన్నేపల్లి పంప్ హౌస్ వద్ద బీఆర్ఎస్ నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరోసారి కాంగ్రెస్ పై ధ్వజమెత్తారు. లోయర్ మానేరులో నీటిని నిల్వచేయలేకపోయారని విమర్శించారు. పైనుంచి నీళ్లు వచ్చే పరిస్థితి లేకపోయినా ఇక్కడ నీరు నిల్వ చేసుకోలేకపోవడం దారుణం అన్నారు కేటీఆర్. కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, రాజరాజేశ్వర సాగర్ లో నీటిని నిల్వ చేసుకుంటే రైతులకు దిగులు ఉండదన్నారు. కేసీఆర్ హయాంలో ఈ రిజర్వాయర్లన్నీ నిండు కుండల్లా ఉండేవని, కానీ ఇప్పుడు నీరు లేక ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనం కోసమే ఈ పని చేశారని, ఇప్పుడు ఎన్నికలైపోయాయి కాబట్టి ఇక రాజకీయంగా ఆందోళన చెందొద్దని ప్రజలకు ఉపయోగపడే పని చేయాలని కాంగ్రెస్ నేతల సూచించారు కేటీఆర్.

# అక్టోబర్ నుండి ఇన్కమ్ టాక్స్ రిటర్న్‌లకు ఆధార్ తప్పనిసరి

మొదటి పేజీ తరువాయి

భిన్నంగా ఉంటుంది. ఇది 12-అంకెల వ్యక్తిగత గుర్తింపు సంఖ్య. ఇది భారతదేశ ప్రజలకు గుర్తింపు చిరునామాకు రుజువుగా పనిచేస్తుంది. అయితే ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడి (ఈఐడి) అనేది 14 అంకెల సంఖ్య, ఇది ఆధార్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారునాకు తాత్కాలికంగా ఇవ్వడం జరుగుతుంది.

పాన్ కార్డ్ కోసం కనీస లేదా గరిష్ట వయో పరిమితి లేదు ఏ వయస్సులో ఉన్న వ్యక్తి అయినా లేదా వ్యక్తుల సమూహం, ట్రస్ట్, ఎల్ఎల్పి, సంస్థ లేదా జాయింట్ వెంచర్ పాన్ కార్డ్ చేయడానికి దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి కనీస లేదా గరిష్ట వయోపరిమితి లేదు. దరఖాస్తు ఫారమ్‌తో పాటు అవసరమైన రుసుము రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్‌లతో పాటు నివాస ధృవీకరణ పత్రం గుర్తింపు ధృవీకరణ పత్రం అవసరం.

పాన్ కార్డ్ కోసం గుర్తింపు ధృవీకరణ పత్రం నివాస చిరునామా అవసరం.




పాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసేటప్పుడు, గుర్తింపు ధృవీకరణ పత్రం నివాస చిరునామా ధృవీకరణ పత్రం రెండింటికీ సంబంధించిన పత్రాలను సమర్పించాలి. వ్యక్తిగత గుర్తింపు కార్డు కోసం ఆధార్ కార్డ్, ఓటర్ ఐడీ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను ఉపయోగించవచ్చు. నివాస చిరునామా కోసం ఆధార్, ఓటర్ కార్డ్, ప్రభుత్వ బ్యాంకు పాస్‌బుక్ కూడా ఉపయోగించవచ్చు.

# మహిళల ఆసియాకప్ టీ20 టోర్నీలో భారత్ జోరు

న్యూ ఢిల్లీ, జులై 26 (తీన్మార్ న్యూస్): మహిళల ఆసియాకప్ 2024 టీ20 టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జోరు కొనసాగుతోంది. వరుస విజయాలతో హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా ఫైనల్ దూసుకెళ్లింది. శుక్రవారం బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి సెమీఫైనల్లో సంచలన బౌలింగ్‌తో టీమిండియా 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 80 పరుగులే చేసింది. భారత బౌలర్లలో రేణుకా సింగ్ (3/10), రాధా యాదవ్(3/14) మూడేసి వికెట్లతో బంగ్లాదేశ్ పతనాన్ని శాసించారు. పూజా వస్త్రాకర్, దీప్తి శర్మ తలో వికెట్ తీసారు. బంగ్లాదేశ్ బ్యాటర్లలో కెప్టెన్ నిగర్ సుల్తానా(51 బంతుల్లో 2 ఫోర్లతో 32), షోర్నా అక్తర్(18 బంతుల్లో 2 ఫోర్లతో 19 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. అనంతరం భారత్ 11 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 83 పరుగులు చేసి సునాయస విజయాన్ని అందుకుంది. ఓపెనర్ షెఫాలీ వర్మ(28 బంతుల్లో 2 ఫోర్లతో 26 నాటౌట్) ఆచితూచి ఆడగా స్మృతి మంధాన(39 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 55 నాటౌట్)అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగింది.



# ఎంపీ ఎన్నికల్లో కేసీఆర్ ను ప్రజలు చీల్చి చండాడారు

మొదటి పేజీ తరువాయి

రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలని సూచించారు. ఎనిమిది నెలలు ఇంట్లో రెండుసార్లు అసెంబ్లీ నడిచిన రాలేదన్నారు. దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రం నిలిచిపోయే విధంగా వ్యవసాయ రంగానికి రూ. 72 వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఏనాడైనా అంత బడ్జెట్ రైతులకు పెట్టావా కేసీఆర్ అని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన అప్పులను తీర్చుతుంది రాష్ట్ర ప్రభుత్వమని చెప్పారు. బ్రాహ్మణ వెల్లంల పది రోజుల్లో ట్రయల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబర్ లోపు కాల్వల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుండి మిషన్ బేరింగ్ ఆగస్ట్ 10న వస్తున్నాయని చెప్పారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం బడ్జెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని ప్రశ్నించారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయని అటువైపు అడుగులు పడుతున్నాయనడానికిదే నిదర్శనమని అన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

# ఇంజినీరింగ్ లో అందుబాటులోకి రానున్న మరో 9వేల సీట్లు

మొదటి పేజీ తరువాయి

నుంచి 7 వేల సీట్లు, అదనపు సీట్లతో కలిపి కొత్తగా 20,500 సీట్లు అందుబాటులోకి రావాలి. ఇందుకు ఏఐసీటీఈ కూడా ఆమోదం తెలిపింది.

అయితే రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత కౌన్సెలింగ్‌లో 2,600 సీట్లకు పర్మిషన్ ఇచ్చింది. తాజాగా రెండో విడతకు సుమారు 9 వేల సీట్లు మంజూరు చేయనుంది. వీటికి సంబంధించి విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం కసరత్తు పూర్తి చేశారు. దాదాపు సగం సీట్లకు కోత పెట్టినట్లేనని కళాశాలల యాజమాన్యాలు చెబుతున్నాయి.

ఇక తొలివిడత కౌన్సెలింగ్‌లో మొత్తం 75,200 మందికి బీటెక్ సీట్లు వచ్చాయి. వీళ్లు ట్యూషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసే గడువు ఈ నెల 23వ తేదీతో ముగిసింది. ఈ గడువులో దాదాపు 55 వేలమంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. మిగతా 20 వేల మంది సీట్లు వదులుకున్నారు. అయితే వీళ్లలో చాలామంది మేనేజ్‌మెంట్ కోటాలో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది.

# రుణమాఫీ ఏమోగాని.. మిగిలిన వడ్డీకి కొత్త అప్పులు

హైదరాబాద్, జులై 26 (తీన్మార్ న్యూస్): రైతు రుణమాఫీ అంశంపై మాజీ మంత్రి హరీష్ రావు ట్విట్టర్ వేదికగా సంచలన ట్వీట్ చేశారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామన్న మాట తప్పి, 7 నెలల తర్వాత ఆ ప్రక్రియను ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ముందుగా ఏడు నెలల వడ్డీ చెల్లించాకే, రుణ మాఫీ చేస్తామని బ్యాంకర్లు వేధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ దేవుడెరుగు, వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని బాధపడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి, డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తామే భరిస్తామనీ, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాకు రైతులు పంపిన విజ్ఞప్తులను మీ పరిశీలనకు పంపుతున్నాను అంటూ ట్వీట్‌కు ఫోటోలు జత చేశారు. వెంటనే సమస్య పరిష్కరించాలని కోరుతున్నా అని ట్వీట్‌ను తెలంగాణ సీఎంఓ కు హరీష్ రావు ట్యాగ్ చేశారు.



తీన్మార్
తెలుగు దినపత్రిక

# డిజిటల్ యూనివర్శిటీ ఆవశ్యకత

విద్యా బోధన ఎన్నో రకాలు, ఆ బోధనకు ఎన్నో మార్గాలు. విద్యార్థులు, గురువులు ప్రత్యక్షంగా ఒకరి సమక్షంలో ఒకరుండి చదువు నేర్పడం, నేర్చుకోవడం సాంప్రదాయిక విధానం. అయితే వివిధ కారణాల వల్ల అందరికీ అది సాధ్య పడక పోవచ్చు . పాఠశాలలు అంతటా అందుబాటులో ఉన్నా కాలేజీలు పట్టణాలకు, యూనివర్శిటీలు నగరాలకే పరిమితం. తగిన ఆర్థిక స్తోమత ఉంటే తప్ప పైచదువులు అందుకోలేరు. 2021-22 విద్యా సంవత్సరంలో మన దేశంలో పదవ తరగతి తర్వాత 35 లక్షల మంది పైచదువులకు వెళ్లలేకపోయారని స్కూల్ ఎడ్యుకేషన్ డేటాలో ఉంది. పదవ తరగతి చదివిన విద్యార్థుల్లో వీరు 20% ఉంటారు. రాష్ట్రాల వారీగా చూస్తే ఈ సంఖ్య ఒడిశా, బీహార్‌లలో 40% పైగా ఉంటే, కర్ణాటక, ఎపి, తెలంగాణలో 27% ఉంది. ఉన్నత విద్య, నైపుణ్య శిక్షణ కొరవడితే రాబోయే కాలంలో యువత దేశానికి భారంగా మారే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. అందుకే నూతన జాతీయ విధానం ద్వారా 2030 నాటికి ఈ సంఖ్యను వీలైనంత తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీని కోసం విద్యా విధానంలో భారీ మార్పులు అవసరం. విద్యా వ్యాప్తికి ప్రత్యక్ష బోధన సాధ్యం కాని చోట 1980 లలో దూర విద్య ప్రవేశించి డ్రాప్‌అవుట్‌ని తగ్గించే ప్రయత్నం చేస్తోంది. ఓపెన్ స్కూళ్ళు, యూనివర్శిటీల కరస్పాండెన్స్ కోర్సుల ద్వారా ఎందరో ఉన్నత విద్యను అందుకుంటున్నారు. పనులు చేసుకుంటూ ఇంటి వద్ద నుండే వీటిలో ప్రవేశం పొంది వివిధ కోర్సులు పూర్తి చేసి ఉద్యోగాల్లో చేరినవారు, పదోన్నతి పొందినవారు ఎందరో ఉన్నారు. అయితే స్టడీ మెటీరియల్ పోస్టు ద్వారా తెప్పించుకోవటం, అప్పుడప్పుడు కాంటాక్ట్ క్లాసులు హాజరుకావడం, నియమిత కేంద్రాలకు వెళ్లి పరీక్షలు రాయడం జరుగుతోంది. ఎక్కడికి కదలకుండా ఉన్నచోట నుండే ఉన్నత చదువులు పూర్తి చేసే సౌకర్యం ఈ సాంకేతిక విప్లవం కాలంలో సాధ్యపడుతుంది. ఈ విధానానికి డిజిటల్ యూనివర్శిటీలు తోడ్పడుతాయి. ఇది డిజిటల్ యుగం. ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉండి వీలైనంత తక్కువ ధరలో కంప్యూటర్ టాబ్ కొనగలిగితే కొండల్లో, కోనల్లో ఉన్నా ఎంటెక్ లాంటి ఉన్నత సాంకేతిక విద్య కూడా ఈ రోజుల్లో సాధించవచ్చు. మన కేంద్ర ప్రభుత్వం పోయిన బడ్జెట్‌లోనే కేంద్రీయ డిజిటల్ విశ్వవిద్యాలయం కోసం రూ. 4 కోట్లు కేటాయించింది. ఆ మొత్తంతో ఎలాంటి పురోగతి లేకపోవడంతో తాజా బడ్జెట్‌లో రూ. 100 కోట్లు నేషనల్ డిజిటల్ యూనివర్శిటీ ఏర్పాటుకు అందిస్తోంది. పార్లమెంట్‌లో యాక్ట్ ద్వారా కేంద్రం జాతీయ డిజిటల్ వర్శిటీని నెలకొల్పాలి. అప్పుడే ఆ యూనివర్శిటీ కోర్సులు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాదిలో ఇది సాధ్యపడవచ్చు. డిజిటల్ యూనివర్శిటీలో కోర్సుల నిర్వహణ, విద్యా బోధన, పరీక్షలు అన్ని డిజిటల్ మాధ్యమంలోనే జరుగుతాయి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ ఆధారంగా వర్చువల్ మోడ్‌లో సర్వం సాధ్యపడుతుంది. హబ్ అండ్ స్పోక్స్ దీనికి మూలాధారం. హబ్ అంటే నిర్వహణ కేంద్రం, స్పోక్స్ అంటే ఈ వ్యవస్థను సమన్వయ పరిచే విద్యా సంస్థలు. కేంద్ర విద్యా శాఖ, ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖల సమన్వయంతో ఇది ఏర్పాటవుతుంది. దేశంలో విశ్వవిద్యాలయాలకు పెద్ద అయిన యుజిసి ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని ఆన్‌లైన్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌ను ఆధునీకరించాలనే సంకల్పం యుజిసికి ఉంది. ఆ సంస్థ ముందుకొచ్చిందంటే డిజిటల్ చదువుకు అన్ని రకాల గుర్తింపు లభించినట్లే. ఇప్పటికే దేశ పౌరులకు వివిధ సేవలు అందిస్తున్న కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ఈ వ్యవస్థను అనుసంధానం చేస్తారు. ఈ కోర్సుల్లో చేరడానికి కనీస విద్యార్హత ఉంటే చాలు. ప్రవేశానికి ఎలాంటి ఎంట్రన్స్ పరీక్షలు ఉండవు. కోర్సు పూర్తికి నిర్ణీత గడువు కాలం ఉండదు. భాషా మార్పు సాంకేతికత అందుబాటులో ఉన్నందున ప్రాంతీయ, మాతృభాషల్లో బోధనను పొందవచ్చు. ఫీజులు తక్కువగా ఉంటాయి. పైగా ఈఎం ఐ విధానంలో కిస్తులుగా చెల్లించే సదుపాయం కల్పిస్తున్నారు. ముందుగా దేశంలోని ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్‌లో, న్యాక్ గ్రేడింగ్‌లో వందలోపు రేటింగ్ వచ్చిన విద్యా సంస్థలను యుజిసి ఎంపిక చేసి అందులోని బోధనను, కోర్సులను డి యు విద్యార్థులకు అందే ఏర్పాట్లు చేస్తుంది. దీని ద్వారా ఒక గొప్ప విద్యా సంస్థలో అడ్మిషన్ లభించకున్నా అదే కోర్సును డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా పూర్తి చేయవచ్చు. డిజిటల్ యూనివర్శిటీ కోసం యుజిసి కేవలం టాప్ కాలేజీలను ఎంపిక చేస్తున్నందువల్ల ఆయా క్లాసుల్లో విద్యార్థులు వినే లెక్చర్లు వీరికి లభిస్తాయి. తద్వారా డియులో అవే కోర్సుల్లో చేరి ఎంతో మంది నిష్ణాతులు, నిపుణులుగా తయారయ్యే అవకాశం ఉంది. యువతలో నైపుణ్య లేమి అంతరించి ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగితను గణనీయ స్థాయిలో తగ్గించవచ్చు. దేశంలోకి వస్తున్న ప్రపంచ స్థాయి కంపెనీల మానవ వనరుల అవసరాన్ని తీర్చే స్థాయికి యువత ఎదిగే అవకాశం ఉంది. విశాలమైన మన దేశంలో గ్రామీణ ప్రాంతమే ఎక్కువ. పేదరికం వల్ల, రవాణా సౌలభ్యం లేనందువల్ల ఏ మూలాన ఏ ప్రతిభ ఉందో తెలియదు. అన్ని ప్రాంతాల శక్తిసామర్థ్యాలు బయటకు రావడం ఇప్పటి అవసరం. ఇది డిజిటల్ చదువు వల్లే సాధ్యపడుతుంది. డిజిటల్ యూనివర్శిటీకి కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతం కావడం ముఖ్యావసరం. దేశంలో 90 కోట్ల మంది ఇంటర్నెట్ వాడుతున్నా భౌగోళికంగా 52% ప్రాంతానికి మాత్రమే ఆ సౌకర్యం లభిస్తోంది. ఇది మరింత విస్తరించవలసి అవసరం ఈ విద్యా విధాన విజయంతో ముడిపడి ఉంది. బ్రాడ్ బాండ్ శక్తి కూడా పెరిగి నెట్ వేగవంతం కావాలి. ఈ దిశగా కూడా ప్రభుత్వం అవసరమైన నిధులు విడుదల చేసి సమాచార ఛత్రాన్ని విస్తరింపజేసి ఈ చదువుకు తోడ్పడాలి.

ప్రస్తుతం మన దేశంలో రెండు రాష్ట్రాల్లో డిజిటల్ యూనివర్శిటీలు ఉన్నాయి. డియు యాక్ట్ ద్వారా కేరళలో 2020లో ఒకటి ఏర్పాటైంది. దీనిలో 3 ఎంటెక్, 5 ఎంఎస్‌సి, 2 ఎంబిఎ కోర్సులు ఉన్నాయి. 2022లో రాజస్థాన్ ప్రభుత్వం జోధ్ పూర్‌లో రాజీవ్ గాంధీ ఫిన్‌టెక్ డిజిటల్ ఇన్‌స్టిట్యూట్‌ని ప్రారంభించింది. కేంద్రం నిర్వహణలో ఏర్పడే జాతీయ డిజిటల్ యూనివర్శిటీకే జాతి అవసరాలను తీర్చే స్తోమత ఉంటుంది.

# ప్రతి ఆడబిడ్డ అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ ఉద్దేశం

**బడ్జెట్లో మహిళలకు ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం**

**ప్రజా భవన్లో 51మంది కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కుల పంచిన ఎమ్మెల్యే నాయిని**



హన్మకొండ, జులై 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళా అభ్యున్నతే మా ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని, ఇందిరమ్మ రాజ్యంలో రానున్న రోజుల్లో మహిళా సాధికారత లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం) లో హన్మకొండ మండలానికి సంబదించిన 51మంది లబ్దిదారులకు రూ.5105916 ల కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. చెక్కులు పొందిన మహిళా మణులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రణాళిక బద్దంగా జరగాల్సిన వ్యవస్థను గత పాలకులు నిర్వీర్యం చేశారు. అన్ని సద్దుకుంటూ ప్రజారంజక పాలనా లక్ష్యంగా నిన్న ఆసెంబ్లీ వేదిక ప్రజా బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయాన్నీ గుర్తు చేశారు. జిల్లాలో మొదటి సరిగా మన నియోజకవర్గ పరిధిలో చెక్కులు అందించడం చాలా సంతోషం. రానున్న రోజుల్లో మరో 231చెక్కులు అందుబాటులోకి రానున్నాయి. ప్రజలు మాయొక్క నిబద్ధతను, చిత్తశుద్ధిని గమనించాలి. మొక్కుబడిగా పనిచేసే ఆలోచన నాకు లేదు. మా బాధ్యతగా నేను చేస్తున్నప్పటికీ మీ అవసరాల దృష్ట్యా నన్ను సంప్రదించి పనులు చేసుకోవాలి. నేను అందుబాటులో లేని క్రమంలో ప్రజా భవన్ లో మీకు సేవ చేసేందుకు మా టీం ఎల్లవేలలో అందుబాటులో ఉంటుంది. రాజేందర్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల బడ్జెట్ లో వరంగల్ కి నిధులు రాలేదని బీజేపీ నాయకులు అనడం సిగ్గు చేటు అని అన్నారు. ఈ రోజు సాయంత్రం డీపీఆర్ టెండర్ కి పిలుస్తున్న విషయం స్థానిక బీజేపీ నాయకులు తెలియదు. హన్మకొండ నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకుని వస్తే బీజేపీ పార్టీ వాళ్లకు కళ్ళు కనిపించడం లేదన్నారు. విమర్శించే నోర్లు పనులు చేసినప్పుడు అభినందించే కనీస అవగాహన లేదన్నారు. మొదటి సారి ముఖ్యమంత్రి హోదాలో మహా నగరానికి రేవంత్ రెడ్డి దాదాపు 6 వేల కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రింగ్ రోడ్డు, సుందరికరణ అంశాలపై చర్చలు జరిపారు. శాసన సభ్యుడిగా ఎన్నికైన తరువాత నియోజకవర్గ అభివృద్ధికొరకు దాదాపు 250కోట్ల నిధులు తీసుకుని రావడం జరిగింది. రాష్ట్ర బడ్జెట్ పై విమర్శించే నాయకులు ఒక్కసారి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గాని, స్మార్ట్ సిటీగా ఉన్నటువంటి వరంగల్ నగరానికి గాని ఏ మేరకు నిధులు కేటాయించారో చెప్పాలన్నారు. నేను చేసిన అభివృద్ధి, తీసుకుని వచ్చిన నిధుల తాలూకా వివరాలు మీరు ఆర్టిఐ ద్వారా తెలుసుకోండన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన ముందుకు సాగని ఖజిపేట బ్రిడ్జి పనులు మళ్ళీ ముందుకు సాగనున్నాయి. చిరకాల కోరికగా ఉన్న కాజిపేట బస్టాండ్ కోసం నిన్న రైల్వే జిఎం గారిని కలిసి సుదీర్ఘ చర్చ సాగించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించిన తరుణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్లు నాగరాజు, నెక్కొండ కిషన్, నాయకులు ఇనగాల రాంప్రసాద్, బంక సరళ, బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, దీపక్ రెడ్డి, ఏ .శివాజీ, సయ్యద్ అఫ్సర్, హన్మకొండ తహసీల్దార్ విజయ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# రాధమ్మ కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

పరకాల, జులై 26 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు చందుపట్ల తిరుపతి రెడ్డి తల్లి చందుపట్ల రాధమ్మ అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం ఉదయం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి రాధమ్మ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవలే మృతిచెందిన కొలనుపాక రాజవీరయ్య, శ్రీరామోజు వీరాచారీ, యర్రం సత్యమ్మ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకులు నక్క చిరంజీవిని చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మాజీ



ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

**ఒకటో వార్డ్ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్**

పరకాల, జులై 26 (తీన్మార్ న్యూస్): వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వార్డు ప్రజలు పారిశుద్ధ కార్మికులకు సహకరించాలని చిత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్లలో వేయాలని చెత్త స్వచ్ఛ ఆటోలలో, ట్రాక్టర్లల్లో వేయాలని ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని కోరినారు.వార్డులో దోమల మందు పాగింగ్ చేయించాలని, బ్లీచింగ్ చల్లించాలని, పట్టణ, వార్డు ప్రజలు ఆరోగ్యంగా ఉండే విధంగా చైర్ పర్సన్, కమిషనర్, చర్యలు తీసుకోవాలని కోరినారు.



ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించలేదు

**ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వర్యం చేయడం కోసమే కేయు అభివృద్ధికి 1500 కోట్లు నిధులను కేటాయించాలి**

**పిడిఎస్యూ కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం డిమాండ్**




హన్మకొండ కేయు, జులై 26 (తీన్మార్ న్యూస్): శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యార్ధంగానికి 30శాతం నిధులు కేటాయించకపోవడంతో కాకతీయ యూనివర్సిటీ పిడిఎస్యు కార్యవర్గం ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రంథాలయం ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పతులు దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ విద్యారంగాన్ని నిర్వర్యం చేసింది అని చెప్పిన రేవంత్ రెడ్డి ఇవాళ అధికారంలోకి రాగానే కేసీఆర్ ఇప్పిన బూట్లని ఈయన తొడుక్కొని అదే పద్ధతిలో రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్నాడని కనిపిస్తున్నాయి నిజంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి వాళ్ళు ఇచ్చిన హామీల మీద శిత్తశుద్ధి ఉంటే తక్షణమే విద్యారంగానికి 30శాతం శాతం నిధులు కేటాయించాలని చర్యలు చేపట్టాలని ఇయ్యాల కాంగ్రెస్ రాష్ట్ర బడ్జెట్లో 7.31శాతం మాత్రమే విద్యారంగానికి నిధులు కేటాయించడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న శిత్తశుద్ధి అర్థమవుతుంది. 21,292 కోట్ల బడ్జెట్ కనీసం వాటి అభివృద్ధి కాదు కదా కనీసం హాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించడానికి కూడా సరిపోని స్థితిలో ఉంది. ఇయ్యాల ఒక్క యూనివర్సిటీని అభివృద్ధి చేయాలంటే కనీసం 1000 నుంచి 1500 కోట్లు కేటాయిస్తే తప్ప యూనివర్సిటీలు బాగుపడే స్థితి రాష్ట్రంలో లేదన్న విషయాన్ని కూడా మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. కానీ ఇవ్వాళ కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ కూడా రిపోర్ట్ తీసుకోకుండా బడ్జెట్ ను ప్రవేశపెట్టింది అని మేము భావిస్తున్నాము. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తామని ఇచ్చిన వాగ్దానం ఏదైతే ఉందో దాన్ని నీలా పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఇవాళ రాష్ట్రంలో విద్యారంగ మొత్తం కూడా నిర్వీర్యం ప్రభుత్వ పాఠశాల విద్య నుంచి మొదలుకొని విశ్వవిద్యాలయాల వారికు కనీసం సౌకర్యలను లేని స్థితి ఇవాళ రాష్ట్రంలో ఉన్నది. మొన్నటికి మొన్న కాకతీయ యూనివర్సిటీలో బిల్డింగులు కూలి విద్యార్థుల మీద పడితే కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించ లేదంటే విద్యారంగం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎలాంటి శిత్తశుద్ధి ఉందో ఆలోచించాలన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి 30శాతం నిధులు కేటాయించి యూనివర్సిటీలకు వీసి లను నియమించి పీడిఎస్యూ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సాయితేజ, వంశీ షేంషుదిన్, నర్సింహా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో కార్గిల్ అమరవీరులకు నివాళులు



నేరేడుచర్ల, జూలై 26 (తీన్మార్ న్యూస్): కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా శుక్రవారం నేరడుచర్లలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన కల్నల్ సంతోష్ బాబు చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, అధ్యక్షుడు గెల్లీ లక్ష్మీనరసింహారావు, ప్రముఖ వ్యాపారవేత్తలు భువనగిరి అంజయ్య గుండా సత్యనారాయణ ఉప్పల పుల్లయ్య ఊటుకూరు నటరాజ్ ఓరుగంటి శ్రీనివాస్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు ఉప్పల కృపాకర్ పాల్వాయి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి అవగాహన సదస్సు



నేరేడుచర్ల, జులై 26 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఇందిరా మహిళ శక్తి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగడానికి తీసుకున్న కార్యక్రమాలు మహిళలకు అవగాహన మహిళ సంఘాలు వివరణ ఈ కార్యక్రమానికి నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ ఎలక సరిత, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఇన్చార్జి పీడి మెప్మా రేణుక, మరియు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిని మర్యాదపూర్వకంగా కలిసి కమండెంట్




మామూనూర్, జులై 26 (తీన్మార్ న్యూస్): ఇటీవల మామూనూర్ నాలుగవ బెటాలియన్ నూతన కమాండెంట్ గా బాధ్యతలు చేపట్టిన బి. రాంప్రకాష్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.

# ఉద్యమకారులను గుర్తించండి

**జే.దేవిద్రాజు తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు**



వనపర్తి నియోజకవర్గం, జూలై 26 (తీన్మార్ న్యూస్): ఉద్యమకారుల పేరు చెప్పుకొని ఎమ్మెల్సీ పీఠంపై కూర్చున్న ప్రొఫెసర్ కోదండరాం సార్ మీరెక్కడ, తెలంగాణ ఉద్యమకారులుగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల కుటుంబమే ఉద్యమాలు చేసి, తెలంగాణ ఉద్యమకారులుగా పదవుల అనుభవించి నిజమైన ఉద్యమకారులను అవమానించింది. ప్రొఫెసర్ కోదండరాం కాంగ్రెస్ ప్రభుత్వం తరపు నుండి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారంటే, చాలా సంతోష పడ్డాం. ఉద్యమకారులను గుర్తించడానికి కోదండరాం కృషి చేస్తారని ఉద్యమకారులుగా గర్వపడ్డాం. కానీ మీరు కూడా ఎమ్మెల్సీ పీఠంపై కూర్చున్న తర్వాత ఉద్యమకారులను మర్చిపోవడం, ఉద్యమకారులకు ద్రోహం చేయడమే. బడ్జెట్ సమావేశాలు ముగిసేలోపు ఉద్యమకారులను గుర్తించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టే చర్యలు తీసుకోవాలని ప్రొఫెసర్ కోదండరాం చొరవ చూపాలని ఉద్యమకారుల తరఫున పత్రికా ప్రకటనలో వినతి చేశారు.

# విద్యా రంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

- బడ్జెట్లో తక్కువ శాతం నిధుల కేటాయింపు
- పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర
- హామీలో విద్యారంగానికి 15 శాతం నిధులు ఇస్తామన్నా మాటను గాలికేనా
- విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలి
- డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ డిమాండ్




హన్మకొండ, జులై 26 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న అశోక జంక్షన్లో రాష్ట్ర విద్యా రంగానికి బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ బడ్జెట్ పత్రాలను డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. ఈ సందర్భం గా సంఘ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యారంగానికి అరకోర నిధులు కేటాయించడం విద్యారంగానికి ఈ ఈ ప్రభుత్వం పట్ల ఉన్న చిత్తశుద్ధి తెలియజేస్తున్నదని ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్లో తక్కువ నిధులు కేవలం ఏడు శాతం మాత్రమే కేటాయించడం సిగ్గుచేయడని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో విద్యారంగానికి పదిహేను శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సవరణ చేసి విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గత పది ఏళ్ల కేసీఆర్ పాలనలో పూర్తిగా విస్మయానికి గురైన ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలకు పునర్వైభవం తీసుకొస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదే తంతును కొనసాగిస్తూ విద్యారంగానికి పూర్తిగా విస్మయానికి గురిచేసే బడ్జెట్ ప్రవేశపెట్టిందని వారన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీ లలో మౌలిక వసతుల కల్పన కోసం కేవలం ఐదు వందల కోట్లు మాత్రమే కేటాయించి అందులో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ లకు వంద కోట్ల చొప్పున కేటాయించి మిగిలిన అన్ని యూనివర్సిటీలకు మూడు వందల కోట్లు అంటే సగటున ప్రతి యూనివర్సిటీకీ కేవలం ముప్పై కోట్లు మాత్రమేమని అవి ఆయా యూనివర్సిటీలకు ఏ మాత్రం సరిపోవని వెంటనే యూనివర్సిటీల బలోపేతానికి కూడా అధిక మొత్తంలో నిధులు పెంచాలని వారి ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులతో అసెంబ్లీ ముట్టడన చేపడుతామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే ఈ కార్యక్రమన్నీ ఉద్దేశించి డిఎస్ఎ హన్మకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా రంగాన్ని పెంపొందించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగా నికి తక్కువ నిధులు కేటాయించిందని, రాష్ట్రంలో ఉన్న అన్ని గురుకులా లకు, సంక్షేమ హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ ఊసే బడ్జెట్లో లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే ఈ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగా వ్యవస్థ బలోపేతం కోసం అధిక నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ జిల్లా నాయకులు అనిల్, బాను,శివ కుమార్, నాగరాజు, అక్షిత, శ్రీహిత, చందన, సంతోష్, వరుణ్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు ఋణాలు రెన్యువల్ చేసి కొత్తగా మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు, జులై 26 (తీన్మార్ న్యూస్): నెలాఖరులోగా మొదటి విడత రుణమాఫీ పొందిన రైతులకు రెన్యువల్ చేసి తిరిగి రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్స్, సంబంధిత అధికారులతో డిసిసి, డిఎల్ఆర్సి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ రుణమాఫీపై బ్యాంకులవారీగా రుణమాఫీ నిధులు విడుదల, పంట రుణాల రెన్యువల్, పిఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఈ, ఎంఎస్ఎంఈ లోన్స్ పై సమీక్షా చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు రైతులకు సమాచారం ఇచ్చి బ్యాంకులు దగ్గరకు వెళ్లి రెన్యువల్ చేసుకునేట్లు చూడాలని అన్నారు. బ్యాంకర్లు వారి వద్దకు వచ్చే ఫిర్యాధిదారుల వివరాలను ప్రతిరోజు కమిటీలకు పంపవలసిందిగా సూచించారు. జిల్లా స్థాయిలో రోజు వారి ఫిర్యాదుల వివరాలను సమీక్షించవలసిందిగా జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. రైతు రుణమాఫీ అమలులో వెనుకంజలో ఉన్న బ్యాంకుల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు, తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. మిగిలిన రుణమాఫీ నిధులను రైతుల సేవింగ్ అకౌంట్ లోకి త్వరగా విడుదల చేయాలని అందుకు బ్యాంకర్లు వ్యవసాయ సహకార శాఖ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసే వెంట వెంటనే అమలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు సమయాలు, పెంచి వారికి సేవలు అందించాలని ఆయన సూచించారు. రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. రుణమాఫీ పొందని రైతులను ఆందోళన చెందకుండా సమాధాన పరిచాల్సిన బాధ్యత బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులదేనని అన్నారు. పి ఎం ఈ జి పి, పి ఎం ఎఫ్ ఏం ఈ, ఎం ఎస్ ఎం ఈ లోన్స్ పై దృష్టి కేంద్రీకరించి అవగాహన కార్ర్యమాలు చేపట్టి అర్హులైన వారికి ఋణములు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్డిఎం టి. రాజ్‌కుమార్, ఎల్ డి ఓ ఆర్ బి ఐ ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్, షేక్ అబ్దుల్ రహీమ్, జిల్లా వ్యవసాయ అధికారి జయచంద్ర, జిఎం డిఐసి కే. రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి సి ఓ సర్దార్ సింగ్, బ్రాంచ్ మేనేజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఎలతో పాటు పిఆర్సి ఫిట్మెంట్ ను ప్రకటించాలి

### తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి



వనపర్తి నియోజకవర్గం, జూలై 26 (తీన్మార్ న్యూస్): తపస్ పెద్దమందడి ఆధ్వర్యంలో నిర్వహించిన తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు పెద్దమందడి మండలంలోని వివిధ ఉన్నత ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి పెద్దమందడి మండల ఇంచార్జ్ నర్మద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ శశివర్ధన్ పెద్దమందడి మండల అధ్యక్షులు అశ్విని రవికుమార్ ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్ జిల్లా సేవా కన్వీనర్ ఈశ్వర్ వెంకటస్వామి తదితర తపస్ ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 5 డిఏ లతోపాటు పిఆర్సి ఫిట్మెంట్ను ప్రకటించాలని కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ ను అమలు చేయాలని బెడ్ చేసిన ఎస్ జి టి ఉపాధ్యాయులకు కూడా ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా అవకాశం కల్పించాలని స్కూళ్లలో స్కావెంజర్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# లంబాడ సామాజిక వర్గానికి రాష్ట్ర క్యాబినెట్లో చోటు కల్పించాలి




వనపర్తి నియోజకవర్గం, జూలై 26 (తీన్మార్ న్యూస్): లంబాడా సంఘాల జేఏసీ జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయం నందు వినతి పత్రం ఇచ్చి మా మంత్రి పదవి సమస్యక ను పరిష్కారం చేయాలనీ బయలుదేరిన లంబాడా సంఘాల నాయకులు తెలంగాణలో సుమారు 40 నుంచి 50 లక్షల జనాభా ఉన్నరు అంటే దాదాపుగా 45 అసెంబ్లీ స్థానాలు 6 పార్లమెంట్ స్థానాలు కేవలం లంబాడ సామాజిక వర్గం ఆధారపడి ఉంటారు. అదేవిధంగా నిన్న జరిగిన అసెంబ్లీలో కూడా మా లంబాడి సామాజిక వర్గం మీదనే ఆధారపడి నిన్న అధికారంలో వచ్చినారు. ఈ విషయాన్ని గుర్తించాలి మరియూ గతంలో 1978 నుంచి మా సామజిక వర్గానికి మంత్రి పదవి ఇస్తున్నారు కానీ ఇప్పుడు ఎలాంటి పదవులు ఇవ్వకపోవడం దురదృష్టకారం, ఇవ్వని పక్షంలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసి ఎసిసి కార్యాలయాన్ని ముట్టడిస్తాం అనేసి హెచ్చరించిన లంబాడా సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ హెచ్చరించారు. ఈ కార్యక్రమం బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ కేతావత్ బాబురామ్ నాయక్, వినోద్ నాయక్, అఖిల్ భాస్కర్ నాయక్ మహేం దర్ నాయక్, నవ్య బాయి, సిద్ధార్థ నాయక్, నిరంజన్, తదితరులు న్నారు.

# కాలువలకు సాగునీటి విడుదల

### రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం
### దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి





మహబూబ్ నగర్ జిల్లా, జులై 26 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి ఆయకట్టు రైతులకు ఖరీఫ్ పంటకు కుడి, ఎడమ కాలువల ద్వారా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నిర్మించి 60 ఏళ్ళు గడుస్తున్న చెక్కుచెదరలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఏడాదికే పగుళ్లు వచ్చి, కుంగిపోయిందన్నారు. కాళేశ్వరం పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల ప్రజా సంపద కొల్లగొట్టిందన్నారు. ఈ సందర్భంగా నీటిని విడుదల చేయడానికి విచ్చేసిన ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికిన కోయిల్ సాగర్ ఆయకట్టు రైతులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిధుల కేటాయింపులో తెలంగాణాకు అన్యాయం

### నిధుల వరద ఆంధ్ర, బీహార్ కు బురద మాత్రం తెలంగాణాకు
### టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమాళ్ళ సతీష్



పాలకీడు, జులై 26 (తీన్మార్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ బీహార్ రాష్ట్రాలకు నిధుల వరద తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బురధా అని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమాల సతీష్ మండిపడ్డారు. శుక్రవారం పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది కాంగ్రెస్ ఎంపీలను 8 మంది బిజెపి ఎంపీలను పార్లమెంటుకు పంపిస్తే వీళ్ళు తీసుకువచ్చింది తెలంగాణ రాష్ట్రానికి గుండు 0 బడ్జెట్ తీసుకు వచ్చారని అదే బిఆర్ఎస్ పార్టీ ఎంపీలను పార్లమెంటుకు గెలిపించి పంపినట్లు ఉంటే తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్ర ప్రభుత్వంపై ఆ పార్లమెంట్ ఆవరణలో నల్ల బ్యాడ్జీలతో ధర్నాలైనా చేసి కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి ఐనా నిధులను తీసుకొచ్చేవారని ఇప్పుడు కేంద్రంతో కొట్లాడే దమ్ము ధైర్యం ఎవరికి లేక ఈ తెలంగాణ ఎంపీలు మౌనంగా చూస్తూ ఉంటున్నారని అన్నారు. పార్లమెంట్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు లేకపోబట్టి తెలంగాణ రాష్ట్రానికి ఎంత అన్యాయం జరుగుతుందో ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు గుర్తించాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు నాగేశ్వరరావు గణేష్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ అమరవీరులకు జోహార్లు

### ముష్కరులతో పోరాడి వీరమరణం పొందిన సైనికులకు శ్రద్ధాంజలి
### కార్గిల్ యుద్ధం దేశ పౌరులు ఎన్నటికీ మరిచిపోలేరు
### 25 గంటల పాటు వెలగనున్న అమర దీపం
### మీ మరణం వృధా కాదు – మీ ఆశయం ఆగిపోదు
### ఎర్రగొల్ల భరత్ వీర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు






వరంగల్, జులై 26 (తీన్మార్ న్యూస్): మన భారత దేశ భూభాగంలోకి 1999లో అక్రమంగా చొరబాడిన పాకిస్తాన్ ఆర్మీతో పాటు ఉగ్రవాదులను కూడా ఉసుగొల్పి భారత సైనికుల పైన భారత సైనిక స్థావరాలపైన దాడి చేసి 527 మంది వీర సైనికులను పొట్టన పెట్టుకున్న సంఘటనను మన



యదిలో గుర్తు చేసుకుంటూ, కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన అమరవీరులకు నివాళులు అర్పిస్తూ శుక్రవారం శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఆ సంఘటనలో మన భారతదేశపు సైనికులు, మరియు పౌరులు వీరోచితంగా పోరాడి వారి దాడిని ఎదిరించి మన భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకొని భారతీయ జాతీయ మూడు రంగుల జెండాను రెపరెపలాడించి భారతదేశాన్ని విజయపథంలోకి తీసుకెళ్లారు. ఈ సంఘటన జరిగి నేటికీ 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంలో వారి యొక్క విరోచిత పోరాటాన్ని స్మరించుకుంటూ వారిని ఆదర్శంగా తీసుకుంటూ వరంగల్ జిల్లా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో విజయ కార్గిల్ దివస్ కార్యక్రమాని పెద్దల సమక్షంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఈ నెల 25 సాయంత్రం 6:00 కి వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ వరకు సుమారుగా 500 మంది వివిధసామజిక కార్యకర్తలు, బీజేపీ కార్యకర్తలు, మాజీ ఆర్మీ సైనికుల ఆధ్వర్యంలో కాగడా ప్రదర్శన చేసి ఆ తరువాత పోచమ్మ మైదాన్ సెంటర్ లో ఆ యొక్క అమరవీరులను స్మరించుకుంటూ అమరదీపం వెలిగించడం జరిగింది. ఈ యొక్క అమరదీపం లో ప్రతి ఒక్క కార్యకర్త మరియు ప్రజలు ఆ దీపంలో నూనె పోసి అమరులను స్మరించుకుంటూ అమరదీపం వెలిగించారు. ఈ దీపం 25 గంటల సేపు వెలుగుతోంది కావున వరంగల్ పౌరులు కూడా తమవంతుగా నూనె తీసుకువచ్చి అందులో పోసి అమరులకు అమరదీపంలో భాగస్వామ్యం కావడం జరిగింది. ఈ యొక్క అమరధీపము శుక్రవారం రాత్రి 9 గంటల వరకు నిరంతరంగా వెలుగుతుందని మరియు అనంతరం కార్గిల్ యుద్ధంలో పోరాటం చేసిన మరియు ప్రాణాలర్పించిన వీర సైనికుల కుటుంబాలను సన్మానించుకోవడం జరుగుతుందని, వారు లేనిదే మన దేశం లేదని వారి యొక్క విరోచిత పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ మరోసారి కార్గిల్ వార్ హీరోస్ నీ స్మరించుకుంటూ ఈ యొక్క కార్యక్రమాన్ని కొనసాగిస్తామని వరంగల్ భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు భరత్ వీర్ తెలిపారు.




# ఒరిజినల్ సర్టిఫికెట్స్ దొరికితే ఇవ్వండి

### నిజాయితీకి తగిన పారితోశకం అందిస్తాం



గరిడేపల్లి, జూలై 26 ( తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన చిలక స్వాతి అలియాస్ చడపంగు స్వాతి తండ్రి చడపంగు వెంకటేశ్వర్లు అను నేనూ గురువారం రోజు పొనుగోడు నుండి గరిడేపల్లి ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తుండగా ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్ మిస్ అయ్యాయి. కాబట్టి ఇట్టి నా ఒరిజినల్ సర్టిఫికెట్స్ దొరికితే 9908485221 అను నెంబర్ కీ సమాచారం ఇవ్వగలరు అని సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం అందిచడం జరుగుతుంది అని గరిడేపల్లి మండల హెడ్ కోటర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిలక స్వాతి తెలిపారు.

# ఫాస్ట్ ఫుడ్ బిర్యానీ సెంటర్ ను ప్రారంభించిన ఎస్సై లక్ష్మీ నరసయ్య

పాలకవీడు,జూలై 26 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలోని జానపాడు రోడ్ లో భూక్యా భగవాన్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన జిబి ఫాస్ట్ ఫుడ్ బిర్యానీ సెంటర్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకీడు మండల ఎస్సై లక్ష్మి నర్సయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు కుక్కల వెంకన్న హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన జిబి పావని ఫాస్ట్ ఫుడ్ %ఢ% బిర్యానీ సెంటర్ ప్రోపరేటర్ భూక్యా భగవాన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రంలో ప్రజలందరికీ, అందుబాటు ధరల్లో లభ్యమవుతున్న బెస్ట్ బిర్యానీ సెంటర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరువు తండ మాజీ సర్పంచ్ కృష్ణా నాయక్ నరేష్ రవీందర్ రమేష్ గంగరాజు, సంతోష్, వినోద్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ముదిరాజ్ లను బీసీడి నుండి బీసీఏకు మార్చాలి**

**మత్స్య పారిశ్రామిక సొసైటీ ఏర్పాటు, నిధులు మంజూరు చేయాలి**

**శ్రీకాంత్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి**





నేరేడుచర్ల, జులై 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ లకు ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని, తెలంగాణ ముదిరాజ్ మహాసభ పక్షాన రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి ఉప సభాపతి పిలుపుమేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు టి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముదిరాజ్ లను బీసీడి నుండి బీసీఏ లకు మార్చాలని, అదేవిధంగా మత్స్య పారిశ్రామిక సొసైటీ ఏర్పాటు చేసి 1000 కోట్లు మంజూరు చేసి,ప్రతి ముదిరాజ్ సభ్యునికి 75 శాతం సబ్సిడీ తో కూడినటువంటి నిధులను మంజూరు చేయాలని శుక్రవారం నేరేడుచర్ల మండల తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన వీరయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

దిర్శించర్ల చెరువు చైర్మన్ పంగ నాగరాజు ముదిరాజ్, తెరాస పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పంగా శ్రీను ముదిరాజ్ తెరాస పార్టీ నేరేడుచర్ల మాజీ యూత్ అధ్యక్షుడు టి రామారావు. చంద్రయ్య పర్వత వెంకటేశ్వర్లు అంకిరెడ్డి సైదులు టీ. కృష్ణ పోలుబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీకి మళ్లీ గోదావర్రీ

**- భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ**

**- 50 అడుగులకు చేరిక**

**- ముంపు ప్రజలను పునరావాసాలకు తరలించండి : కలెక్టర్**



భద్రాచలం: భద్రాచలం ఏజెన్సీకి మరోసారి గోదావరి భయం మొదలైంది. బుధవారం వరకు శాంతించిన గోదావరి గురువారం ఉదయం నుంచి మరోసారి తన ప్రతాపాన్ని చూపింది. రెండు రోజుల వ్యవధిలోనే మరోసారి 50 అడుగులకు చేరుకోవడంతో రెండో ప్రమాద హెచ్చరికను జల వనరుల శాఖ అధికారులు జారీ చేశారు. దాంతో లోతట్టు ప్రాంత ప్రజల గుండెల్లో వరద భయం మరోసారి ముంచుకొస్తుంది. ఇప్పటికే పట్టణంలోని ఎట్టపాక సరిహద్దు ప్రాంతంలో ఉన్న స్లూఈజ్‌ల నుంచి భారీగా వరద నీరు శివారులోని ఏఎంసీ, కొత్త కాలనీలకు చేరుతోంది. మరోసారి గోదారి ఉప్పొంగడంతో ముంపు మరింత పెరిగే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. సుభాష్ నగర్ కాలనీ చప్ట దిగువ కొత్త కాలనీ, అయ్యప్ప కాలనీ వద్ద ఉన్న స్లూఈజ్ లోంచి భారీగా వరద నీరు లీకయ్యే ప్రమాదం ఉందని లోతట్టు ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. పట్టణంలో పలు పునరావాస కేంద్రాలను సిద్ధం చేసిన రెవెన్యూ అధికారులు అవసరమైన మేరకు లోతట్టు ప్రాంత ప్రజలు అధికారులకు సహకరిస్తూ పునరావాస కేంద్రాలకు తరలిరావాలని స్పష్టం చేస్తున్నారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ పట్టణంలోని ఐటీడీఏ, ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న కంట్రోల్ రూమ్‌లను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని, వరదలతో ఎటువంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశాలు సైతం జారీ చేశారు. మళ్లీ వరద వృద్ధి ప్రారంభంతో భద్రాచలం నుంచి కూనవరం–చింతూరుకు వెళ్లే జాతీయ రహదారి రాకపోకలను అధికారులు నిలిపివేశారు. అదేవిధంగా భద్రాచలం నుంచి ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు వెళ్లే రహదారి సైతం బూర్గంపాడు వద్ద ముంపునకు గురికాగా అధికారులు ఈ దారిని కూడా మూసివేసి రాకపోకలను నిలిపివేశారు. ఇటు చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలకు వెళ్లే జాతీయ రహదారి సైతం తూర్పాక, కన్నాయిగూడెం గ్రామాల వద్ద ముంపునకు గురైంది.

# కాసులు కురిపించిన వాహనాల నెంబర్లు

హైదరాబాద్, ప్రజల్లో ఫ్యాన్సీ నెంబర్లకు ఉండే క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అచ్చొచ్చే నెంబర్ అనో, న్యూమరాలజీ ప్రకారమో తమకు నచ్చిన నెంబర్‌ను ఎంచుకోవాలని ఆశపడుతుంటారు. అందరిలో ప్రత్యేకంగా నిలవాలని కోరుకుంటారు. ఇందుకోసం ఎంత ఖర్చు అయినా పర్లేదని భావిస్తుంటారు. అలాంటి వారి కోసమే రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీఏ) వేలంపాట నిర్వహిస్తుందని తెలిసిందే.ఇందులో భాగంగానే పలు ఫ్యాన్సీ నెంబర్లను ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తుంటారు. తాజాగా జరిగిన వేలంలో అత్యధిక ధరకు ఫ్యాన్సీ నెంబర్లను సొంతం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లోని రవాణా కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటలో ఫ్యాన్సీ నెంబర్లను భారీ మొత్తానికి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాట ద్వారా ప్రభుత్వానికి ఏకంగా రూ. 51,17,514 సమకూరడం గమనార్హం. దీనిబట్టే ఫ్యాన్సీ నెంబర్లకు ఉన్న క్రేజ్ ఎలాంటిదో అర్థమవుతోంది.ఈ వేలంపాటలో భాగంగా టీజీ 09 ం 9999 నెంబర్‌ను ఏకంగా రూ. 19,51,111కి సొంతం చేసుకున్నారు. హానర్స్ డెవపలర్స్ అనే సంస్థ ఈ నెంబర్‌ను సొంతం చసుకుంది. ఇక కొత్త ప్రారంభమైన టీజీ 09 ః 0001 నెంబర్‌ను ఎన్‌జీ మైంజ్ ఫ్రేమ్ అనే సంస్థ రూ. 8.25 లక్షలకు దక్కించుకుంది. అలాగే ఎఉ 09 ః 0009 నెంబర్‌ను రూ 6,66,666కి, ఎఉ 09 ః 0006 నెంబర్‌ని రూ 2,91,166కి, టిజి 09 బి 0005 రూ. 2,50,149 అలాగే టిజి 09 బి 0019 నెంబర్‌ని రూ. 1,30,000 దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు.

# 63 జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తాం

**-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ముత్తారం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

మంథని: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం ముత్తారం , లక్కారం గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ,పాఠశాలలోని టాయిలెట్లు, భోజన శాల, కిచెన్ ఏరియా ను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులను తనిఖీ చేసి ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం , రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు.లక్కారం గ్రామంలోని పాఠశాల ప్రహరి గోడ పాక్షికంగా దెబ్బతినడం గమనించిన కలెక్టర్ వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పోతారం జడ్పిహెచ్ఎస్ పాఠశాల గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని, కాంపౌండ్ వాల్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ముత్తారం ఎంపిపిఎస్ పాఠశాల వద్ద కూలిపోయే దశలో నిరుపయోగంగా ఉన్న 3 తరగతి గదులను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట డివిజనల్ పంచాయతీ అధికారి కే సతీష్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి .బి.వేణుమాధవ్, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం. వరలక్ష్మి, ఏపిఎం డి.పద్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు గుడ్ న్యూస్ ప్రతి మండలానికి ఓ ఇంటర్నేషనల్ స్కూల్

హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులపై సీఎం రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అందులో భాగంగానే మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న తరువాత అక్కడి లాబీలో భట్టి మీడియా చిట్ చాట్?లో మాట్లాడారు విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నామని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులపై సీఎం రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అందులో భాగంగానే మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న తరువాత అక్కడి లాబీలో భట్టి మీడియా చిట్ చాట్?లో మాట్లాడారు విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. అలాగే అంగన్ వాడీలను ప్లే స్కూల్ తరహాలో మార్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్ వాడీలలో విద్యనందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ అంగన్ వాడీలలో విద్యాబోధనకు ఒక టీచర్?ను నియమించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. అయితే అందులో అంగన్వాడీ ఉద్యోగుల సపరేటు, 3 వరకు చెప్పే టీచర్లు సపరేటుగా నియమిస్తామన్నారు. ఈ అంశంపై గతంలో సీఎం రేవంత్ రెడ్డి, మేధావులతో చర్చించారన్న సంగతి గుర్తు చేశారు. 4 నుంచి 12 వరకు సెమీ, రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ స్కూల్స్?కు వెళ్లేందుకు విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయం కల్పించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు చెప్పారు. రెసిడెన్షియల్ స్కూల్స్?తో సమాంతరంగా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. మండలానికి 3 చొప్పున సెమీ అండ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకొస్తామన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. మొన్న జరిగిన బాసర ఐఐటీ ఘటన దురదృష్టకరం అన్నారు. బాసరలో ఐఐటీలో మత్తు పదార్థాలు అదుబాటులోకి రావడాన్ని ఖండిస్తున్నానన్నారు. కేంద్ర బడ్జెట్?లో ప్రాధాన్యత ఇవ్వాలని తాము అడిగామని.. కేంద్రం మొండి చెయ్యి చూపిందన్నారు.

# వాక్.. రోగాలకు చెక్.!

**- అరగంట నడిస్తే అలసట మాయం**

**- వాకర్స్లో పెరుగుతున్న ఉత్సాహం**

**- ఉరుకుల పరుగుల జీవితంలో నడకకు ప్రాధాన్యం**

**- పట్టణాలతోపాటు పల్లెల్లోనూ వాకింగ్**

**- సంపూర్ణ ఆరోగ్యమంటున్న వైద్యులు**

మల్హర్ రావు: పార్కులో షటిల్ ఆడుతున్న, వాకర్స్ మార్పులు ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. చిన్న వయస్సులోనే అనుకొని రోగాల బారినపడు తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంగా ఉండాలన్నా%ఔ%ఆయుష్షు పెరగాలన్న ప్రతిరోజూ నడ వడమే మేలని చెబుతున్నారు వైద్య నిపుణులు. నడకతో పాటు తేలికపాటి వ్యాయామం కూడా అవసరమని సూచిస్తున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా.. ప్రజలు వాకింగ్పై దృష్టి పెట్టారు మండలంల్ ఎక్కువగా ప్రధాన రహదారులపై ఉదయం,సాయంత్రం వేళలో వాకింగ్ చేస్తూ ఉంటారు. దీంతో తెల్లవారక ముందే రోడ్లు, మైదానాలు సందడిగా మారుతున్నాయి. పల్లె, పట్నమనే తేడా లేకుండా వాకింగ్ లతో దర్శసమిస్తున్నాయి. ఎముకలు కొరికే చలిలోనూ, వర్షంలో సైతం నడుస్తున్నారు. ఆరోగ్యం కోసం, అలసట నుంచి విముక్తి కోసం శ్రమిస్తూనే ఉన్నారు. శారీరక శ్రమ లేకపోవడం, ఆహారపు అలవాట్లలో మార్పుల వల్ల శరీరం. రోగాల పుట్టగా మారుతుంది. ఇలాంటి తరుణంలో ప్రజల్లో మార్పు కనిపిస్తోంది. ఉదయమే లేస్తున్నా జాలువారుతున్న పొగ మందులో ఆరోగ్యంతోపాటు ఆహ్లాదాన్ని వెతుక్కుంటున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా, చిన్నా, పెద్ద, పురుషులు, మహిళలు, వృద్ధులు వాకింగ్ చేస్తున్నారు. తమ ఆరోగ్యం కోసం తీరిన సమయం లో ఒక గంట కాళ్లకు పని చెబుతున్నారు.:ఉరుకుల పరుగుల జీవితం.. కాలంతో పోటీ పడుతూ సాగే జీవనం.. ఈ రోజుల్లో ఆరోగ్యంగా ఉండేందుకు చాలా కష్టపడాల్చి వస్తుంది.

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ ఫలాలు అందేలా చర్యలు

**-పిహెచ్సి సెంటర్ లలో ప్రసవాలు జరిగేలా చర్యలు**

**-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మంథని: ప్రభుత్వం రుణమాఫీ చేసిన అర్హులైన రైతులందరికీ వాటి ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముత్తారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ముత్తారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సందర్శించిన కలెక్టర్, ప్రభుత్వం రుణమాఫీ చేసిన రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియను పరిశీలించారు. రుణమాఫీ రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ రుణమాఫీ జరిగిన రైతులందరి రుణాలు త్వరితగతిన రెన్యూవల్ చేయాలని, రుణ మాఫీ ఫలాలు సంబంధిత రైతులకు అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ క్షేత్రస్థాయి ధ్రువీకరణ ద్వారా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యల పై దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు కేటాయించి , వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ముత్తారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ గ్రామాలలో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు, పంచాయతీ కార్యదర్శి విధులు తదితర అంశాల పై సూచనలు జారీ చేశారు.ముత్తారంమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రసవాలను నిర్వహించాలని, ప్రస్తుత నెల ప్రసవం జరిగే మహిళలను మ్యాపింగ్ చేసుకోని ఫాలో అప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో పీ. హెచ్.సీ ద్వారా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట డివిజనల్ పంచాయతీ అధికారి కే సతీష్, ముత్తారం తహసిల్దార్ సుమన్, సింగల్ విండో చైర్మన్ యాదగిరి రావు, డిప్యూటీ డిఎండహెచ్ఓ డాక్టర్ రవి సింగ్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి బి.వేణుమాధవ్, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం. వరలక్ష్మి, వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ప్యాక్స్ సీఈఓ ప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ అమరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో బర్రెపై దాడి చేసి చంపిన చిరుతపులి..

మెదక్ : మెదక్ జిల్లాలో ఓ చిరుత పులి కలకలం సృష్టించింది. రామాయంపేట మండల పరిధిలోని తొణిగండ్ల గ్రామ సమీపంలో చిరుత పులి.. బర్రెపై దాడి చేసి చంపింది.

దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ ఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నట్లు అటవీశాఖ అధికారులు నిర్ధారించారు.

తొణిగండ్ల గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ పొలంలో కొత్తగారి రమేశ్ అనే రైతు బర్రెను కట్టేశాడు. శుక్రవారం ఉదయం అక్కడికి వెళ్లి చూడగా బర్రె చనిపోయి ఉంది. దీంతో రమేశ్ అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాడు. ఘటనాస్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు.. చనిపోయి పడి ఉన్న బర్రెను పరిశీలించారు. చిరుత పులి దాడిలో బర్రె చనిపోయినట్లు అటవీశాఖ అధికారులు, పోలీసులు నిర్ధారించారు. చిరుత పులి సంచారం నేపథ్యంలో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. సమీప అడవుల్లోకి ఎవరూ కూడా ఒంటరిగా వెళ్లొద్దని పోలీసులు సూచించారు. చిరుత పులి జాడలు కనిపిస్తే అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.



# దిల్‌సుక్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ నిందితుడు మృతి

దిల్‌సుక్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో నిందితుడిగా ఉన్న ఇండియన్ ముజాహిద్దీన్ చెందిన ఉగ్రవాది మృతి చెందాడు. చర్లపల్లి జైలులో ఖైదీగా ఉన్న సయ్యద్ మక్బూల్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ గాంధీ ఆస్పత్రిలో మృతి చెందాడు.

దేశవ్యాప్తంగా జరిగిన పలు బాంబు దాడుల్లో మక్బూల్ హస్తం ఉన్నట్లు ఎన్ఐఏ గుర్తించింది. దిల్ సుక్ నగర్ బ్లాస్ట్ కేసులో గతేడాది సయ్యద్ కు జీవిత ఖైదు విధించింది ఢిల్లీ కోర్టు.

అప్పటి నుంచి తీహాడ్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు మక్బూల్. ఆరు నెలల క్రితం హైదరాబాద్, తెలంగాణలో నమోదైన కేసుల కారణంగా ట్రాన్సిట్ వారెంట్ పై అధికారులు తీసుకొచ్చారు. ఈ క్రమంలోనే కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సయ్యద్ మక్బూల్ చికిత్స పొందుతూ గాంధీ ఆస్పత్రిలో మృతి చెందాడు.



# వాయిదాలతో అభ్యర్థుల్లో అసహనం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దాదాపు 9 ఏళ్లకు తెలంగాణలో గ్రూప్?2 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్‌లో నాటి టీఎస్‌పీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషర్ విడుదల చేసింది. దాదాపు 700 పోస్టులతో విడుదల చేసిన ఈ నోటిఫికేషన్ విడుదలై ఏడాది దాటింది. కానీ, ఇప్పటికీ పరీక్షలు జరుగలేదు. అంటే 40 ఏళ్ల ఉద్యోగార్హతతో దరఖాస్తు చేసున్న అభ్యర్థుల అర్హత వయసు కూడా దాటిపోయింది. అయినా.. ఇప్పటికీ పరీక్ష నిర్వహించి ఫలితాలు ఇవ్వలేదు. కారణాలు ఏదైనా.. నిరుద్యోగుల జీవితాలతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆటలాడుకుంది అన్నది వాస్తవం. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదని.. ఇచ్చినా పరీక్షలు నిర్వహించడం లేదని.. పరీక్షలు నిర్వహించినా ప్రశ్నపత్రాలు లీక్ చేస్తుంది అన్న కారణాలతో 2023 నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఓడించారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారు. కానీ, ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా గ్రూప్?2 పరీక్ష నిర్వహించలేకపోయింది. టీఎస్‌పీఎస్సీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్షాళన చేసింది. కొత్త కమిటీని నియమించింది. తర్వాత టీఎస్‌పీఎస్సీ పేరును టీజీపీఎస్సీగా మారింది. కానీ, గ్రూప్?2 పరీక్ష నిర్వహించలేకపోయింది. గడిచిన ఆరు నెలల్లో కేవలం గ్రూప్ ? 1 పరీక్ష నిర్వహించడానికే ఆరు నెలల సమయం తీసుకుంది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్ ? పరీక్ష ఆగస్టు 7, 8వ తేదీల్లో నిర్వహించాల్సి ఉంది. కానీ, దానిని కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం డిసెంబర్‌కు వాయిదా వేసింది. డిసెంబర్‌లో ఎప్పుడు నిర్వహిస్తారనేది టీజీపీఎస్సీ కూడా స్పష్టత ఇవ్వలేదు. అభ్యర్థుల విన్నపం మేరకే ఇచ్చామంటున్నా.. అది చాలా మంది విద్యార్థుల్లో అసహనాన్ని పెంచుతుంది.తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో 2014 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన టీఆర్‌ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో కొత్త రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడింది. దీంతో తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన లక్షలాది మంది ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూశారు. కానీ కేసీఆర్ సర్కార్ పోలీస్ రిక్రూట్‌మెంట్‌కే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. చివరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 8 ఏళ్ల తర్వాత 18 శాఖల్లోని ఖాళీల భర్తీకి 2022, డిసెంబర్‌లో నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రూప్?2 స్థాయి ఉద్యోగాల భర్తీకి నాటి టీఎస్‌పీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ ఇచ్చింది. 2023 ఆగస్టులో పరీక్షలు నిర్వహిస్తామని నోటిఫికేషన్‌లో పేర్కొంది. అయితే అదే సమయంలో గ్రూప్?1 ప్రశ్నపత్రం లీక్ అయింది. దీంతో గ్రూప్?1 పరీక్ష రద్దు చేసిన టీఎస్‌పీఎస్సీ, గ్రూప్?2ను కూడా టీఎస్‌పీఎస్సీ పోస్టుపోన్ చేసింది. తర్వాత అదే ఏడాది నవంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తామని తర్వాత టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది.

అంతకన్నా ముందే గ్రూప్?1 పరీక్ష మళ్లీ నిర్వహించింది. అయితే పరీక్ష నిర్వహణలో లోపాలతో అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ పరీక్షను కూడా కోర్టు రద్దు చేసింది. దీంతో గ్రూప్?2 పరీక్షను టీఎస్‌పీఎస్సీ డిసెంబర్‌కు వాయిదా వేసింది. అయితే 2023 నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగడం, బీఆర్‌ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి రావడం, టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనకు చర్యలు చేపట్టడంతో డిసెంబర్‌లో కూడా గ్రూప్?2 నిర్వహించలేదపోయింది.టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన తర్వాత కొత్తగా ఏర్పాటు చేసిన కమిటీ.. గ్రూప్?1 పరీక్షను జూన్‌లో, గ్రూప్?2 పరీక్షను ఆగస్టు 7, 8 తేదీల్లో, గ్రూప్?3ని డిసెంబర్‌లో నిర్వహించాని నిర్ణయించింది. ఈమేరకు షెడ్యూల్ విడుదల చేసింది. రివైజ్ షెడ్యూల్ ప్రకారం.. గ్రూప్?1 పరీక్షను నిర్వహించింది. ఫలితాలు కూడా ప్రకటించింది. ఇక గ్రూప్?2 పరీక్ష ఆగస్టు 7, 8వ తేదీల్లో నిర్వహించాలిస ఉండగా, డీఎస్సీ పరీక్ష జూలై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో డీఎస్సీ రాసే వారిలో చాలా మంది గ్రూప్?2కు సిద్ధమవుతున్న నేపథ్యంలో పరీక్ష వాయిదా వేయాలని కోరారు. ఆందోళనలు చేశారు. టీజీపీఎస్సీని ముట్టడించారు. చివరక ప్రభుత్వం అభ్యర్థుల ఒత్తిడికి దిగివచ్చింది. ఆగస్టులో నిర్వహించాల్సిన పరీక్షను డిసెంబర్‌కు వాయిదా వేస్తున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. అయితే ఏ తేదీన నిర్వహించేది స్పష్టత ఇవ్వలేదుపరీక్షల వాయిదాలతో ఇప్పటికే నిరుద్యోగుల్లో అసహనం పెరిగింది. అందుకే గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఓడించారు. ఇపుపడు రేవంత్‌రెడ్డి సర్కార్ కూడా కేసీఆర్ బాటలోనే పయనిస్తున్నట్లు కరిపిస్తోంది. ఇప్పటికే అభ్యర్థులు రెండేళ్లుగా ప్రిపరేషన్‌లో ఉన్నారు. వాయిదాల కారణంగా పేద అభ్యర్థులు చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు కోచింగ్ సెంటర్లు లాభపడుతున్నాయి. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కూడా అంగీకరించారు. కానీ, అభ్యర్థుల ఒత్తిడితో పరీక్షను వాయిదా వేశారు. కానీ, వాయిదాలతో ప్రభుత్వం ఇబ్బంది పడాల్సి వస్తుందన్న విషయాన్ని ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించాల్సిన అవసరం ఉంది.

# మెదక్ జిల్లాల్లో కుటుంబనియంత్రణలు బంద్

మెదక్, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు అన్ని వైద్యసేవలు అందుబాటులో ఉండాలని పాలకులు పదే పదే చెబుతున్నా ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. కుటుంబ నియంత్రణ కోసం గతంలో పాలకులు 'ఒకరు చాలు.. ఇద్దరు ముద్దు' అనే నినాదంతో ఎన్నో సదస్సు నిర్వహించి అవగాహన కల్పించి మరి క్యాంప్ లు నిర్వహించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. కానీ రెండేళ్లుగా మెదక్ లో ప్రభుత్వ ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పూర్తిగా నిలిపి వేయడంతో మహిళలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి జేబులు ఖాళీ చేసుకోవాల్సిన పరిస్థితి జిల్లా కేంద్రంలో నెలకొంది. మెదక్ జిల్లాలో మాతా శిశు ఆరోగ్య కేంద్రంతో పాటు నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట ఏరియా ఆసుపత్రులు, 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. రామాయంపేటలో కేవలం నార్మల్ డెలివరీలు మాత్రమే జరగగా ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల్లో సర్జరీ ప్రసూతి కాన్పులు చేపడుతున్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వం హయంలో ఆధునాతన సౌకర్యాలతో మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఏర్పాటైంది. దీంతో ప్రసవాలు సైతం భారీ స్థాయిలో చేస్తూ రాష్ట్రంలోనే అత్యధిక ప్రసవాలు చేసిన రికార్డు కూడా తీసుకువచ్చారు.రామాయంపేటలో కేవలం నార్మల్ డెలివరీలు మాత్రమే చేయగా మెదక్, నర్సాపూర్, తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సర్జరీ ప్రసవాలు సైతం చేస్తున్నారు. దాదాపు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య దాదాపుగా తగ్గిపోయింది. దీంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇందుకు ప్రభుత్వ కృషిపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమవు తోంది. కానీ రెండేళ్ల క్రితం రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మహిళా మృతి నేపథ్యంలో రాష్ట్ర కుటుంబ నియంత్రణ నిలిపి వేశారు. అందులోని ప్రసవాలు సంఖ్య పెరగడం మూలంగా కుటుంబ నియంత్రణ పని భారంగా వైద్యులు భావిస్తున్నట్టు తెలుస్తోంది. దీంతో చాలా వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పూర్తిగా నిలిపి వేసినట్టు వైద్యులే చెబుతున్నారు.గర్భిణులకు ప్రసవాలు చేసేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు పెంచిన సర్కారు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిలిపి వేసిందా అనే సందేహాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు బిల్లు వసూల్ చేయడం మూలంగా చాలా మంది మహిళలకు ఆర్థిక భారంగా మారింది. ఒక వేళ నర్సాపూర్ వెళ్లి సర్జరీ చేయించుకోవాలని భావించిన అక్కడ మూడు రోజుల పాటు ఉండి రావడం పేద ప్రజలకు ఇబ్బందిగా మారింది. జిల్లా కేంద్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు కొనసాగించేలా జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సీనియర్ డాక్టర్ శివదయాల్ మాట్లాడుతూ వైద్యాశాఖలో బదిలీల ప్రక్రియ సాగుతుందని, చాలా మంది బదిలీ అయ్యారని, సిబ్బంది పూర్తి స్థాయిలో వచ్చిన తరవాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు చేస్తామని చెప్పారు.గతంలో కుటుంబ నియంత్రణ కోసం జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ల శిబిరాలు నిర్వహించేవారు. కానీ రాష్ట్రంలో ఒక చోట జరిగిన ఉదంతాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో సైతం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ శిబిరాలు నిర్వహించడం లేదు. దీని వల్ల మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లా అంతటా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణకు భారీగా పెరిగిన అప్పులు

హైదరాబాద్: తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఇవాళ అసెంబ్లీ ప్రవేశ పెట్టింది. ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2024 సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఫిబ్రవరిలోనే బడ్జెట్ ప్రవేశ పెట్టాల్సి ఉన్నప్పటికీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తీసుకొచ్చారు. పూర్తిస్థాయిలో ఆర్థిక వనరులపై పట్టు లేదని, కేంద్రం నుంచి రావాల్సిన నిధుల వివరాలు తెలియాల్సి ఉన్నందున అప్పట్లో ఆ నిర్ణయం తీసుకున్నారు. ఈ మధ్యనే కేంద్రం కూడా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులను బేస్ చేసుకొని ఇప్పుడు బడ్జెట్‌ను రూపకల్పన చేశారు.

మొత్తం రూ.2,91,159 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. 'ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే కలలు సాకారమవుతాయని సుదీర్ఘ కాలం ఉద్యమించారు. వారి ఆవేదన గుర్తించి యూపీఏ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత దశాబ్ధి కాలంలో పురోభివవృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదు. గత పాలకులు అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమయ్యారు. ప్రజల సంక్షేమాన్ని కూడా పట్టించుకోలేదు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారు. రాష్ట్ర ఆవిర్భావ సమయానికి ఉన్న 77 వేల కోట్ల రూపాయల అప్పు... ఆరు లక్ష 71వేల 750 కోట్లకు చేరింది.' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

బడ్జెట్ సమగ్ర స్వరూపం ఇదే

మొత్తం బడ్జెట్– 2,91,159

రెవెన్యూ వ్యయం – 2,20,945 కోట్లు

మూల ధన వ్యయం – 33,487

'తప్పుడు నిర్ణయాలు – నో రిజల్ట్స్'

'గత పాలకులు తీసుకున్న తప్పుడు నిర్ణయాల కారణంగా సాగునీటి ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అవినీతి సొమ్మును ఏ కాల్వల ద్వారా పారించాలని గత పాలకులు పని చేశారు. దీంతో మన నీళ్లను మనం సమర్థంగా ఉపయోగించుకోలేకపోయాం. దీన్ని సరిదిద్దేందుకు ఈసారి నిధులు కేటాయించాం. అప్పులు పెరగడంతో రాష్ట్ర ఆర్థిక స్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంది. సొంత జాగీరులా మార్చేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. రాష్ట్రం ఏర్పడే నాటికి పరిపుష్టిగా ఉన్న రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చేశారు. ఉద్యోగులకు సరైన టైంలో జీతాలు ఇవ్వలేకపోతున్నాం. వాళ్లే కాకుండా ప్రభుత్వ పథకాలపై ఆధారపడిన వాళ్లు కూడా ఇబ్బంది పడుతున్నారు.' అని భట్టి పేర్కొన్నారు.

వివిధ రంగాలకు చేసిన కేటాయింపులు

ప్రభుత్వ రంగం

కేటాయించిన నిధులు కోట్లలో

1 వ్యవసాయ రంగం 72,659

2 నీటిపారుదల రంగం 22,301

3 విద్యా రంగం 21,292

4 వైద్య ఆరోగ్య రంగం 11,468

5 పారిశ్రామిక రంగం 2,762

6 ఐటీ అభివృద్ధి కోసం 774

7 స్త్రీ శిశు సంక్షేమ 2736

8 విద్యుత్ రంగం 16,410

9 హార్టీకల్చర్– ఆయిల్ పామ్ సాగు 737

10 పశు సంవర్ధక రంగం 1980

11 ప్రజాపంపిణీ వ్యవస్థ 3836

12 పంచాయతీరాజ్ –గ్రామీణాభివృద్ధి 29,816

13 హైదరాబాద్ నగరాభివృద్ధి 10,000

14 రీజనల్ రింగ్ రోడ్ 1525

15 ఎస్సీ సంక్షేమం 33,124

16 ఎస్టీ సంక్షేమం 17,056

17 మైనార్టీ సంక్షేమం 3,003

18 బీసీ సంక్షేమం 9,200

19 అడవులు పర్యవరణ రక్షణ రంగం 1,064

20 శాంతి భద్రతలు 9,564

21 రోడ్లు, భవనాలకు 5,790

# మహిళల నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన ఏడిసిపిమల్లారెడ్డి

సిద్దిపేట: టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, మరియు సిద్దిపేట షీటీమ్ బృందం అధ్వర్యంలో మహిళల నూతన చట్టాలపైఅవగాహన కార్యక్రమం జరిగింది.

అడిషినల్ డిసిపి మల్లారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. ఫైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క



పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జులై 1 నుండి అమలైన నూతన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఎవరైనా వేధించిన రోడ్లపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, త్రీటౌట్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, స్కూల్ స్పెషల్ ఆఫీసర్ అర్షియా, మరియు అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ హ్యాండ్ షోరూమ్స్ లో పోలీసుల తనిఖీలు

ఖమ్మం: ఖమ్మం జిల్లా మధిరలో సెకండ్ హ్యాండ్ బైక్ షోరూమ్స్ పై పోలీసులు తనిఖీ నిర్వహించారు. సెకండ్ హ్యాండ్ షోరూమ్స్ లో దొంగ బైక్ లు కొంటున్నారునే సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఇటీవల మధిర ప్రాంతంలో బైక్ దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండడంతో పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు. ఎవరైనా దొంగ బండ్లు తీసుకొచ్చి అమ్మజూపితే తమకు సమాచారం ఇయ్యాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .

# ఉమ్మడి జిల్లా రాజకీయ చరిత్రపై చర్చగోష్టిలో పాల్గొనండి



## -మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతీ

మంథని : కరీంనగర్ జిల్లా రాజకీయ చరిత్రపై మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో చేపట్టిన చర్చ గోష్టిని విజయవంతం చేయాలని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28న మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిలిం భవన్ లో ఉమ్మడి జిల్లా రాజకీయ చరిత్రపై చర్చ గోష్టి నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు రాజకీయంగా ఎంతో చరిత్ర ఉందని ఇక్కడ ప్రజా ప్రతినిధులుగా గెలుపొందిన వారు దేశ రాజకీయాలను శాసించే విధంగా ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రులుగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. ఇక్కడి రాజకీయ చరిత్రను వెలుగు తీసేందుకే చర్చ గోష్టి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ చరిత్ర గోష్టి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ విలేకరుల సమావేశంలో మంథని విద్యార్థి యువత ప్రతినిధులు రామడుగు మారుతి, ఖాజా మొహీనుద్దీన్, గాయకుడు సర్వ చిన్న బాపుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల, జూలై 25: పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి,పారిశుధ్యం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. జగిత్యాల కేంద్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి –లక్ష్మణ్ తో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు..పురపాలిక పరిధిలో నిర్మించనున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పట్టణ ప్రగతి నేపథ్యంలో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో ముందుండాలని పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధికి అధికారులు సమిష్టి తో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్యం మెరుగు పరిచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.పట్టణ పారిశుద్ధ్య, అభివృద్ధి, గ్రీనరీ పనులపై కలెక్టర్ తో మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

# చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి..



## – సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు విమల

కొనరావుపేట : చేనేత కార్మికులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల అధ్యక్షురాలు జవ్వాజి విమల అన్నారు కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మాట్లాడారు చేనేత కార్మికుల చేత ప్లే కార్డ్స్ తో శుక్రవారం చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతూ నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేత కార్మికులకు ఎలాంటి నిధులు కేటాయించలేదని అన్నారు దిమ్మ పెల్లిలో చేనేత కార్మికుల పవర్ లోన్ మూత పడిందని అన్నారు గత ప్రభుత్వం బతుకమ్మ చీరలు ఇచ్చిన విధంగా వీరు కూడా అందజేసి చేనేత కార్మికులకు పని కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు నల్ల తిరుపతి లక్ష్మీరాజ్యం రా పెల్లి గణేష్ రాములు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లులో పొలిటికల్ వార్

వరంగల్: ఓరుగల్లులో గట్టి సవాల్ విసురుతోంది బీఆర్ఎస్. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యాలయాలకు నోటీసులిస్తున్న ప్రభుత్వం? హన్మకొండలో నిర్మించిన బీఆర్ఎస్ భవన్‌కూ నోటీసులు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కూల్చివేతకు నోటీసులిచ్చింది. ఐతే ప్రభుత్వం జారీ చేసిన నోటీసులపై న్యాయపోరాటం ప్రారంభించిన బీఆర్ఎస్? స్థానిక రాజకీయాలను దీటుగా ఎదుర్కోవాలని నిర్ణయించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయని రాజేందర్‌రెడ్డి కూడా బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు కూల్చివేయాల్సిందనేనన్నట్లు కంకణం కట్టుకోవడంతో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ రంగంలోకి దిగి ఎమ్మెల్యేను దీటుగా ఎదుర్కొంటున్నారుప్రస్తుతం దూకుడు మీదున్న కాంగ్రెస్‌ను ఎదుర్కోవాలంటే చాలా చోట్ల బీఆర్ఎస్ నేతలు వెనక్కి తగ్గుతున్నారు. ఇంకా నాలుగున్నరేళ్లు అధికారం మిగిలివుండగా, కాంగ్రెస్ నేతలతో తగాదా ఎందుకంటూ సైడైపోతున్నారనే వాదన వినిపిస్తోంది. కానీ, ఓరుగల్లులో ఇందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు కూల్చివేస్తామని కాంగ్రెస్ బెదిరిస్తుంటే? కాంగ్రెస్ కార్యాలయమూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారంటూ ప్రత్యారోపణలతో కాకరేపుతున్నారు మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్. పార్టీ ఆఫీసు కోసమని ప్రభుత్వం వద్ద స్థలం తీసుకున్న కాంగ్రెస్ అందులో కమర్షియల్ కాంప్లెక్స్ నడపడం ఎంతవరకు కరెక్టు అంటూ ప్రశ్నిస్తూ కాక పుట్టిస్తున్నారు. అంతేకాదు కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒక మాటంటే? ఆయనకు గట్టిగా కౌంటరిస్తూ బీఆర్ఎస్‌లో జోష్ నింపుతున్నారు. గత ఎన్నికల్లో ప్రత్యర్థులుగా పోటీ చేసిన ఎమ్మెల్యే నాయని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మధ్య మాటల యుద్ధం పతాకస్థాయిలో కొనసాగుతోంది. 2009 నుంచి గత అసెంబ్లీ ఎన్నికల వరకు ఎమ్మెల్యేగా పనిచేసిన వినయ్‌భాస్కర్‌ను ఇరకాటంలో పెట్టేలా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పావులు కదుపుతున్నారు. సమాచార హక్కు చట్టాన్ని అస్త్రం చేసుకుని? మాజీ ఎమ్మెల్యేను, బీఆర్ఎస్‌ను రాజేందర్‌రెడ్డి టార్గెట్ చేయడంతో రాజకీయం వాడివేడిగా మారింది. దూకుడు మీదున్న ఎమ్మెల్యేను అడ్డుకోవడానికి వినయ్‌భాస్కర్ కూడా జోరు చూపిస్తుండటంతో ఓరుగల్లు పంచాయితీ ఆసక్తికరంగా మారింది తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ రాజకీయ అనుభవంతో బీఆర్ఎస్ టార్గెట్‌గా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నివైపుల నుంచి ఒత్తిడి తెస్తుండటం కోర్టులో కేసులు వేసి బీఆర్ఎస్‌కు ముప్పతిప్పలు పెడుతుంటే బీఆర్ఎస్ కూడా అంతే స్థాయిలో ప్రతిస్పందిస్తూ. తలవంచేది లేదన్నట్లు సంకేతాలు పంపుతోంది. దీంతో ఓరుగల్లు రాజకీయం రక్తికడుతోందంటున్నారు. మొత్తానికి రాష్ట్రంలో ఎక్కడా లేనట్లు అధికార, ప్రతిపక్షాలు ఢీ అంటే ఢీ అన్నట్లు తలపడుతుండటమే హైలెట్‌గా నిలుస్తోంది.

# హైదరాబాద్ కు భారీగా నిధులు

## మెట్రో పెంపునకు బడ్జెట్ లో కేటాయింపులు

హైదరాబాద్, దేశంలోని ప్రధాన నగరాల్లో ఒకటైన హైదరాబాద్ అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చారిత్రాత్మక నగరంగా అభివర్ణించిన భట్టి విక్రమార్క...ఈ నగరం ఒక ఐకాన్ గా పేరు గడించిందన్నారు. ఈ నగరాభివృద్ధిలో గత కాంగ్రెస్ ప్రభుత్వాల సేవలు మర్చిపోలేమన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన నగర పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి వ్యవస్థలు పదేళ్ళుగా నిర్లక్ష్యానికి గురైనట్టు విమర్శించారు. మితిమీరిన కాలుష్యంతో మూసీ, హుస్సేన్ సాగర్ విషతుల్యమయ్యాయి అన్నారు. మురికి నీటి కాలువల నిర్వహణ లోపంతో, ఆక్రమణలతో చినుకు పడితే నగరం జలమయమై నగరవాసులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

## నగరు శివారుల్లో టౌన్‌షిప్‌లు

దూరదృష్టి లేని ప్రణాళికలు, ఇబ్బడిముబ్బడి అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించకపోవడంతో హైదరాబాద్ నగరాభివృద్ధిపై ప్రభావం చూపాయన్నారు తెలంగాణ ఆర్థిక మంత్రి . కేవలం కొన్ని ఫ్లై ఓవర్లు నిర్మించి దానినే అభివృద్ధిగా భ్రమింపజేశారని విమర్శించారు. హైదరాబాద్‌లో భూముల వేలం ద్వారా వేల కోట్లు సమకూరినా వాటి వినియోగం నగరాభివృద్ధిపై జరగలేదని అన్నారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న పరిశ్రమల్లో, ఐటి సంస్థలు పని చేస్తున్న వాళ్లు రోజూ దూర ప్రయాణాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారికి పనిచేసే ప్రాంతానికి దగ్గరగా నివాసాలు ఉంటే ప్రయోజనం ఉంటుందని ట్రాఫిక్ రద్దీ కూడా తగ్గుతుందని తెలిపారు. దీని వల్ల హైదరాబాద్ శివారుప్రాంతాలు కూడా వృద్ధి చెందుతాయన్నారు. శాటిలైట్ టౌన్‌షిప్‌ల నిర్మాణం ప్రోత్సహించాలనేది తమ ప్రయత్నంగా వివరించారు. ఈ టౌన్ షిప్‌లలో పేద, మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండే ధరల్లో గృహాల నిర్మాణాలు ప్రోత్సహిస్తామన్నారు. టౌన్ షిప్‌లలో అన్ని రకాల సదుపాయాలు అంటే... పార్కులు, కమ్యూనిటీ హాలులు, వాణిజ్య సంస్థలు, పాఠశాలలు అన్నీ అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.

## పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు అభివృద్ధి

వీటితోపాటు హైదరాబాద్‌లో ఉన్న ట్రాఫిక్ సమస్యను తగ్గించే ఏర్పాట్లూ చేస్తామన్నారు ఆర్థికమంత్రి. ప్రైవేటు వాహనాల వినియోగం తగ్గించి పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థని పటిష్టపరచడం ద్వారా కొంత వరకు సమస్యను అధిగమించే వీలుందన్నారు. దీనికి మెట్రో రైలు వ్యవస్థ అతి ముఖ్యమైందని పేర్కొన్నారు. ప్రస్తుతం మూడు ట్రాఫిక్ కారిడార్లలో మెట్రో సౌకర్యం ఉందని.. రెండో దశ ప్రతిపాదనలను సమీక్షించి, వాటిని సవరించి, కొత్త ప్రతిపాదనలను రూపొందించామన్నారు.

## మెట్రోపై కీలక ప్రకటన

వివిధ వర్గాల అవసరాలను తీర్చడంతోపాటు నగరంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో, ప్రభుత్వం 78.4 కిలోమీటర్ల పొడవు ఉన్న ఐదు ఎక్స్టెండెడ్ కారిడార్లను 24,042 కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుస్తుందని తెలిపారు. మెట్రో రైలును ఓల్డ్ సిటీకి పొడిగించి దానిని శంషాబాద్ విమానాశ్రయానికి అనుసంధానం చేస్తామన్నారు. ప్రస్తుతమున్న కారిడార్లను నాగోలు నుంచి ఎల్.బి.నగర్ వరకు విస్తరిస్తామని తెలిపారు. నాగోలు, ఎల్.బి నగర్, చంద్రాయణగుట్ట స్టేషన్లను ఇంటర్ చేంజ్ స్టేషన్లగా అభివృద్ధి చేస్తామన్నారు.

# జలపాతాలకు నో ఎంట్రీ

హైదరాబాద్: తెలంగాణ నయాగర బొగత జలపాతాలకు నో ఎంట్రీ బోర్డు పడింది. ఒకవైపు జలపాతాలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మరోవైపు సందర్శకులు అత్యుత్సాహంతో ప్రమాదాలు బారిన పడుతున్నారు. తాజాగా జలపాతాల వరదల్లో చిక్కుకుని ఓ విద్యార్థి మృతి చెందగా మరో ఇద్దరిని రెస్క్యూ టీమ్ కాపాడారు. విహార యాత్రలు విషాదాంతం అవుతుండడంతో తాత్కాలికంగా మూసివేశారు. ములుగు జిల్లాలోని బొగత జలపాతాల వద్ద మంగవారం విషాద సంఘటన చోటు చేసుకుంది. ఉదృతంగా ప్రవహిస్తున్న జలపాతాల వద్ద వరదల్లో చిక్కుకుని ఓ ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందాడు. మొత్తం ముగ్గురు వరదల్లో కొట్టుకుపోతుండగా ఇద్దరిని సెక్యూరిటీ సిబ్బంది ప్రాణాలతో కాపాడారు. తోటి స్నేహితులతో కలిసి విహారయాత్రకు వచ్చిన ఆ యువకుడు మాత్రం తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. చేతికందిన కొడుకు జలసమాధి కావడంతో ఆ కుటుంబానికి గర్భశోకం మిగిలింది. జలపాతాల వద్ద ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా కొందరి నిర్లక్ష్యం నిండు ప్రాణాలు బలి తీసుకుంటుంది. మృతి చెందిన యువకుడు వరంగల్‌లోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన జస్వంత్‌గా గుర్తించారు. ఓ ప్రయివేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఏడుగురు స్నేహితులు కలిసి సరదాగా బొగత జలపాతాల సందర్శనకు వెళ్లారు. జలపాతాలు వీక్షించిన అనంతరం అక్కడ ఫోటోలు దిగారు. అనంతరం జలపాతాల వరద లోతు గమనించకుండా ముగ్గురు యువకులు స్నానాలు చేయడానికి అందులోకి దిగారు. వరదల్లో చిక్కుకున్న ముగ్గురిలో జశ్వంత్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కళ్ళ ముందే అంతా చూస్తుండగానే ఈ ప్రమాదం జరిగింది. వరదల్లో చిక్కుకుని నిండు ప్రాణాలు కోల్పోయాడు.

ముగ్గురు యువకులు వరదల్లో కొట్టుకుపోతుంటే గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి ఇద్దరి ప్రాణాలు కాపాడారు. కానీ అప్పటికే జస్వంత్ ప్రాణాలు కోల్పోయాడు. వాటర్ ఫాల్స్ నుండి డెడ్ బాడీ బయటకు తీసి వెంకటాపురం ఏరియా ఆసుపత్రి మార్చురీ కి తరలించారు. అయితే, అయితే జలపాతాలు అత్యంత ప్రమాదకరంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో అటవీశాఖ అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. వరద ఉధృతి తగ్గేవరకు ఎవరూ రావద్దని ఆంక్షలు విధించారు. ప్రమాదాల నివారణకు నో ఎంట్రీ పెట్టేశారు.

# చోరీ కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ సిబ్బంది.

## విలువైన వస్తువులు రికవరీ

## కొత్త చట్టాలద్వారా నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని వెల్లడి

మెట్ పల్లి: మెట్ పల్లి పట్టణంలోని ప్రియదర్శిని కాలనీ లో జరిగిన చోరీ కేసును చాకచక్యంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ లు ఛేదించి దొంగలను పట్టుకున్నామని బుధవారం సాయంత్రం జరిగిన ప్రెస్ మీట్ లో వివరించారు. పోలీస్ వారి కథనం ప్రకారం జులై 12న మధ్యాహ్నం ప్రియదర్శిని కాలనీ, మెట్‌పల్లిలో గుర్తు తెలియని నిందితులు ఇనుప రాడ్‌తో ఇంటి తాళం పగులగొట్టి, ఇంట్లోకి ప్రవేశించి, బీరువా తెరిచి బంగారు ఆభరణాలు చోరీ చేసారని, మెట్ పల్లి డిఎస్పీ ఉమా మహేశ్వర రావు సూచనల మేరకు మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై చిరంజీవి తన సిబ్బందితో కలిసి నిందితుల కోసం గాలిస్తు ఉండగా 24వ తేదీ బుధవారం మెట్ పల్లి పాత బస్ స్టాండ్ వద్ద తనిఖీ నిర్వహిస్తుండగా నిందితులు శ్రీరామ్ శివసాగర్ మరియు కట్ట మల్లేష్ బీడీ వర్కర్స్ కాలనీ, మెట్‌పల్లికి చెందినవారిని అదుపులో కి తీసుకున్నారని తెలిపారు. అంతేకాకుండా, నిందితుడు శ్రీరామ్ శివసాగర్ గతంలో 2023 సంవత్సరంలో ఇబ్రహీంపట్నం శివార్లలో బాధిత మహిళను కత్తితో బెదిరించి మేడలోని బంగారు పుస్తెల తాడు దోచుకున్నాడని వివరించారు. నిందితుల వద్ద నుండి ఒక జత ఇయర్ రింగ్స్ మరియు సాకెట్ గుండ్లు,ఒక బంగారు గొలుసు మరియు "ఖీ" చిహ్నాన్ని కలిగి ఉన్న లాకెట్,వెండి పట్టా గొలుసులు, బంగారు నల్ల పూసల తాడు,గోల్డ్ ఇయర్ రింగ్స్ మొత్తం 52.1 గ్రాముల బంగారం మరియు 55 గ్రాముల వెండి విలువ మూడు లక్షల డెబ్బైవేలు రూపాయలు మరియు ఎక్టివ స్కూటీ, ఒక మొబైల్ విలువ ముప్పైవేలు, మొత్తం సుమారు నాలుగు లక్షల విలువగల వస్తువులను స్వాధీన పరుచుకున్నారని మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ప్రతి గ్రామంలో మరియు రోడ్లపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, వాటి ద్వారా నేరస్తుల వివరాలు క్లుప్తంగా బయటపడతాయని తెలిపారు. జులై 1 వ తేదీ నుండి కొత్త చట్టాలు అమలులో ఉన్నాయని, కొత్త చట్టాల ద్వారా నేరస్తులపై కఠిన చర్యలు తీసుకొనబడతాయని, శిక్షలు కూడా కఠినంగా ఉంటాయాన్ని హెచ్చరించారు. గత సంవత్సరం ఇబ్రహీంపట్నంలో జరిగిన దొంగతనంలో మరియు ఈ నెల మెట్ పల్లి లొ జరిగిన దొంగతనంలో పాల్పడిన ఇద్దరు వ్యక్తులను బుధవారం పట్టుకొని రిమాండ్ కు తరలిస్తున్నామని తెలిపారు. ఇట్టి దొంగలను చాక చక్యంగా వల పన్ని సమాచారం సేకరించిన సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై చిరంజీవి మరియు పీసీలు కిరణ్, సంతోష్ లను ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. సమావేశంలో సీఐ నిరంజన్ రెడ్డితో పాటు, ఎస్ఐ చిరంజీవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్కల దాడుల నియంత్రణకు ప్లాన్

హైదరాబాద్, హైదరాబాద్ పరిధిలో ఈ మధ్య వీధి కుక్కల వల్ల తలెత్తుతున్న సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. చిన్నారుల పైన వీధి శునకాలు మూకుమ్మడిగా దాడి చేస్తున్న ఘటనలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో అయితే, పసి పిల్లలను కూడా కుక్కలు చంపేసిన ఘటనలు కూడా ఉన్నాయి. దీని కారణంగా ప్రజలు తమ పిల్లలను రోడ్లపై ఆటలకు పంపేందుకు సైతం జంకుతున్నారు. ఎటు వైపు నుంచి ఏ వీధి కుక్క వచ్చి దాడి చేస్తుందో అని భయపడిపోతున్నారు. 'మీ ఏరియాలో కుక్కల బెడద ఉందా? అయితే, టోల్ ఫ్రీ నంబర్లు 040-21111111, 040-23225397కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి. మా డాగ్ క్యాచింగ్ టీంలు నేరుగా వచ్చి వీధి శునకాలను సంరక్షణ కేంద్రాలకు తరలించి స్టెరిలైజేషన్ చేస్తాయి" అని జీహెచ్ఎంసీ ఓ ప్రకటనలో తెలిపింది. ఒక్క హైదరాబాద్‌లోనే 4 లక్షల వీధి కుక్కలు ఉన్నట్లు సమాచారం ఉందని ఈ మధ్యే ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ వెల్లడించింది. తెలంగాణలో రోజూ ఏదో ఒక ప్రాంతంలో కుక్కలు కరుస్తు?న్న ఘటనలు జరుగుతున్నాయని వీటిని నియంత్రించాలని ఈ మధ్యే ప్రభుత్వానికి ఒక లేఖ కూడా రాసింది. భారత జంతు సంక్షేమ సంఘం గైడ్ లైన్స్ ఏమాత్రం ఆచరణయోగ్యంగా లేవని.. ప్రజల ప్రాణాల కన్నా కుక్కల ప్రాణాలకే ప్రాధాన్యం ఇచ్చేలా నిర్ణయాలు ఉన్నాయని అన్నారు. కుక్కలను మానవతా దృక్పథంతో చూడాలని అనడంలో అభ్యంతరం లేదని అన్నారు. తెలంగాణలో ప్రమాదకరంగా ఉన్న ఈ వీధి కుక్కలను నిర్మూలించడం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వానికి రాసిన లేఖలో కోరింది.

సీఎం రేవంత్ సమీక్ష: వీధి కుక్కలు పిల్లల్ని కరుస్తున్న ఘటనలు పెరిగిపోవడంతో ఇటీవల హైకోర్టు కూడా సుమోటోగా విచారణ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, జీహెచ్ఎంసీకి కొన్ని ఆదేశాలు కూడా ఇచ్చింది. ఈ నేపథ్యంలో కుక్కల సమస్యపై గత సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష కూడా చేశారు.

# రైతు బీమా స్కీమ్ రెన్యువల్ స్కీమ్

హైదరాబాద్, అన్నదాతలకు తెలంగాణ వ్యవసాయశాఖ మరో కీలక అప్డేట్ ఇచ్చింది. రైతులు మరణించినపుడు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేదోడు కల్పించే రైతుబీమా పథకాన్ని మరో ఏడాది పొడిగించేలా అడుగులు వేసింది. గతంలో ఉన్న వారి పాలసీలను రెన్యూవల్ చేయటంతో పాటు.... కొత్తగా అర్హులైన రైతులకు కూడా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. రైతు బీమా స్కీమ్ కు దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 5వ తేదీని తుది గడువుగా ప్రకటించింది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని 18 నుంచి 59 ఏళ్ల వయసు ఉన్న రైతులు స్థానిక ఏఈవోకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించింది. జులై 28వ తేదీ వరకు పట్టాదారు పాస్‌బుక్ వచ్చిన రైతులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది ప్రభుత్వం. అర్హులైన రైతులు పట్టాదార్ పాస్‌బుక్ లేదా డిజిటల్ సంతకం చేసిన డీఎస్ పేపర్, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు దరఖాస్తుకు తప్పనిసరిగా జతపరచాల్సి ఉంటుంది. 2018 ఆగస్టు 15 నుంచి ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చారు. ఈ పథకంలో నమోదైన రైతు ఏ కారణంతో మృతి చెందినా బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా సొమ్ము అందుతుంది. తొలి ఏడాదిలో ప్రతి రైతు పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఐసీకి రూ.2,271 చొప్పున చెల్లించగా గతేడాది.... రూ.3,556 చొప్పున చెల్లించింది. తొలి రెండు సంవత్సరాలు ఎప్పటికప్పుడు దరఖాస్తులు స్వీకరించారు. 2020 నుంచి ప్రతి వానాకాలంలో ఒకసారి మాత్రమే అర్హుల నుంచి సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. పథకంలో చేరిన రైతుపేరిట ప్రభుత్వం ఎల్ఐసీకి నిర్ణయించిన మేరకు ప్రీమియం చెల్లిస్తోంది. 18 ఏళ్లు నిండి 59 ఏళ్లలోపు వయసున్న అన్నదాతులు మాత్రమే పథకంలో నమోదుకు అర్హులుగా ఉంటారు. ప్రస్తుతం వయసు నిండినవారిని, చనిపోయినవారి పేర్లను పథకంలోనుంచి తొలగించి నూతనంగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందినవారివి చేరుస్తున్నారు. ఇప్పటికే ఈ పథకంలో నమోదైనవారు నూతనంగా నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఈనెల 28 వరకు పట్టాదారు పాసుపుస్తకాలు పొందినవారిని అర్హులుగా పరిగణిస్తారు. కొత్తగా వీరు అప్లికేషన్ చేసుకోవచ్చు. ఏఈవోల వద్ద ఆయా గ్రామాల జాబితాలు ఉంటాయి. అయితే పేరు నమోదు చేసుకునే రైతు స్థానికంగా ఉండాలి. పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా, రైతుతోపాటు నామినీ ఆధార్‌కార్డుల నకలు ప్రతులను, నామినీ నమోదు పత్రాన్ని పూరించి ఏఈవోలకు ఇవ్వాలి. చట్టపరమైన వారసత్వం కలిగినవారు నామినీగా ఉండాలి. గతంలో పథకంలోని రైతుల పేరిట నమోదైన నామినీ చనిపోతే నామినీ పేరు మార్పునకు అవకాశం ఉంటుంది. మరోవైపు పంట పెట్టుబడి సాయం కోసం ప్రకటించిన రైతు భరోసా స్కీమ్ పై కూడా తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కేబినెట్ సబ్ కమిటీ జిల్లాల వారీగా అభిప్రాయాలను సేకరించగా? ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే అవకాశం ఉంది. దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎన్ని ఎకరాల లోపు రైతుకు రైతు భరోసా అందించాలనే దానిపై ఓ క్లారిటీ రానుంది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత?. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు

హైదరాబాద్, తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు, ఆర్ఆర్ఆర్ (రీజనల్ రింగ్ రోడ్డు) ప్రాజెక్టుకు రూ.1,525 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు, మెట్రో వాటర్ వర్క్స్‌కు రూ.3,385 కోట్లు కేటాయించారు. నగరంలో పారిశుద్ధ్య, మురుగు, నీటి, తాగునీటి సమస్యలు గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు భట్టి విమర్శించారు. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు. విపత్తుల నిర్వహణకు ఏకీకృత సంస్థ హైదరాబాద్, ఓఆర్ఆర్ వరకూ గల ప్రాంతాలను కోర్ అర్బన్ రీజియన్‌గా గుర్తించి వాటి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని భట్టి విక్రమార్క అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డును నగర సరిహద్దుగా పరిగణిస్తామన్నారు. 'ఓఆర్ఆర్ పరిధిలో విపత్తుల నిర్వహణకు ఒక ఏకీకృత సంస్థ ఏర్పాటు చేస్తాం. జీహెచ్ఎంసీ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ – మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాలు దీని పరిధిలోకి వస్తాయి' అని పేర్కొన్నారు. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొనడానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయాన్ని ఊజఆఖీంం చేస్తుంది. ఈ సంస్థలో ఆస్తుల పరిరక్షణకు, విపత్తుల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఉంటాయి. బడ్జెట్‌లో హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చెందుతుంది. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించుకుంటాయి. ఈ ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు ప్రతిపాదించారు. ఉఊఓఅ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు కేటాయింపు. ఊఓఆం పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.500 కోట్లు, మంచినీరు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి మెట్రో వాటర్ వర్క్స్‌కి రూ.3,385 కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, ఓఆర్ఆర్‌కు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, పాత నగరానికి మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్‌కు రూ.50 కోట్లు కేటాయిం పు. రీజనల్ రింగ్ రోడ్డు అభివృద్ధి వేగవంతం చేసేలా చర్యలు. ఉత్తర ప్రాంతంలోని 158.6 కి.మీ. పొడవున్న సంగారెడ్డి తూప్రాన్ గజ్వేల్ – చౌటుప్పల్ రోడ్డును, దక్షిణ ప్రాంతం లోని 189 కి.మీ.ల పొడవు న్న చౌటుప్పల్ –షాద్ నగర్–సంగారెడ్డి రోడ్డును, జాతీయ రహదారు లుగా ప్రకటించడానికి వీలుగా అప్ గ్రేడ్ చేయాలని ప్రతిపాదన. ఆర్ఆర్ఆర్ హైదరాబాద్ నగర ఉత్తర దక్షిణ ప్రాంతాలనూ, తూర్పు పశ్చిమ ప్రాంతాలనూ కలుపుతూ జాతీయ రహదారి నెట్ వర్క్‌తో అనుసంధానం. ఎక్స్ ప్రెస్‌వే ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని దీని నిర్మాణానికి తగినంత భూమిని సేకరించే ప్రయత్నం. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా తొలుత నాలుగు లేన్లతో నిర్మించి దానిని 8 లేన్ల సామర్థ్యానికి విస్తరణ. దీంతో ఓఆర్ఆర్ కు ఆర్.ఆర్.ఆర్ కు మధ్య పలు పరిశ్రమలు, వాణిజ్య సేవలు, రవాణా పార్కుల అభివృద్ధి. ప్రాథమి క అంచనాల ప్రకారం ఆర్.ఆర్.ఆర్ ఉత్తర ప్రాంతం అభివృద్ధికి రూ.13,522 కోట్లు, దక్షిణ ప్రాంతాభివృద్ధికి రూ.12,980 కోట్లు ఖర్చు. ఈ మేరకు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి ప్రతిపాదనలు వివరించారు.

# ఏసీబీ వలలో సబ్ రిజిస్టర్

హన్మకొండ జిల్లా: పరకాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. సబ్ రిజిస్టర్ సునీత, ప్రవేట్ డాక్యుమెంటల్ ఆపరేటర్ బి .నరేష్ గిఫ్ట్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం శ్రీనివాస్ అనే వ్యక్తి సంప్రదించగా డబ్బులు డిమాండ్ చేసారు. దాంతో శ్రీనివాస్ ఏసీబీ అధికారులనుఆశ్రయించడంతో 80,000 నగదు ఇస్తుండగా సబ్‌రిజిస్టర్‌తో పాటు, ప్రవేటు ఆపరేటర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

## ఆర్. డి. వో హనుమా నాయక్

కమాన్ పూర్: ఉచిత నేత్ర వైద్య శిభిరంతో పాటు పేద ప్రజలకు అండగా ఉంటూ కమాన్ పూర్ లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవలు ప్రశంసనీయమని మంథని ఆర్. డి. వో. హనుమా నాయక్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి (ఆదర్శనగర్ ) లోని సాన గార్డెన్ లో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్, రేకుర్తి ఉదారత ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర పరీక్ష వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఏర్పటైన ఏడాది కాలంలోనే కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోనే ఉత్తమ క్లబ్ గా గుర్తింపు పొంది అవార్డు అందుకున్నాదంటే వీరి సేవలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోందాన్నారు. అలాగే సదాశాయ ఫౌండేషన్ కూడ మరణానంతరం దాతల నుండి నేత్రాలు సేకరించి చూపు లేని వారికి ఎందరికో చూపును ప్రసాధించేలా కృషి చేస్తున్నారన్నారు. ఈ రెండు సేవ సంస్థలు సంయుక్తంగా సేవ కార్యక్రమాలలో వల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందాన్నారు. ఇక ముందు కూడ ఇంకా ఇలాంటి సేవ కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

అనంతరం 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించి పరీక్ష అవసరమైన 40 మందిని ప్రత్యేక బస్సులో రేకుర్తి ఉదారత ఆసుపత్రికి తరలించారు. వీరికి కేవలం రూ, 220 లు మాత్రమే నామ మాత్రపు ఫీజుతో ఉచిత కంటి ఆపరేషన్, భోజనం, వసతి, ప్రయాణం, మందులు ఉచితమేనని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి వెల్లడించారు. అలాగే రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ కంటి పరీక్షలు నిర్వహించారు. కొండ వేణుమూర్తి చైర్మన్ వైస్ చైర్మన్ చిగుర సురేష్ సహకారంతో కమాన్ పూర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆరిపోద్దీన్, పి. ఏ. సి. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, ఎస్. ఎం. ఎస్. పి. వో నూక రమేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డా, విజయ్ కుమార్, సదాశాయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, లయన్స్ క్లబ్ సభ్యులు బండ సాయి శంకర్ బొజ్జ రాజసాగర్, జబ్బార్ ఖాన్, బొజ్జ నర్సింహాచారి,పొన్నం నవీన్ కుమార్, చదువు వెంకట్ రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రచిన్ మాయాజాలం.. హెడ్ మెరుపులు.. మ్యాక్స్‌వెల్ ఊచకోత

మేజర్ లీగ్ క్రికెట్ 2024లో వాషింగ్టన్ ఫ్రీడం ఫైనల్‌కు చేరింది. ఇవాళ (జులై 26) జరిగిన క్వాలిఫయర్‌లో ఆ జట్టు శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన యూనికార్న్స్.. రచిన్ రవీంద్ర (2.4-1.11-4), మార్కో జన్సెన్ (4-0-46-3), నేత్రావల్కర్ (4-0-23-2), ఫెర్గూసన్ (3.2-0-24-1) ధాటి??కి 19 ఓవర్లలో 145 పరుగులకు ఆలౌటైంది. యూనికార్న్స్ ఇన్నింగ్స్‌లో హసన్ ఖాన్ (57) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలో??కి దిగిన వాషింగ్టన్.. ట్రవిస్ హెడ్ (44 బంతుల్లో 77 నాటౌట్‌బీ 10 ఫోర్లు, 3 సిక్సర్లు), గ్లెన్ మ్యాక్స్‌వెల్ (23 బంతుల్లో 54 నాటౌట్‌బీ 4 ఫోర్లు, 5 సిక్సర్లు) అజేయ ఇన్నింగ్స్‌లతో చెలరేగడంతో సునయాస విజయం (15.3 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి) సాధించింది. వాషింగ్టన్ ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ 1, ఆండ్రియస్ గౌస్ (9), రచిన్ రవీంద్ర (3) తక్కువ స్కోర్లకే పెవిలియన్‌కు చేరారు. యూనికార్న్స్ బౌలర్లలో హసన్ ఖాన్ 2, పాట్ కమిన్స్ ఓ



వికెట్ పడగొట్టారు. ఈ గెలుపుతో వాషింగ్టన్ నేరుగా ఫైనల్‌కు చేరుకోగా.. యూనికార్న్స్ రేపు జరుగబోయే ఎలిమినేటర్ మ్యాచ్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్‌ను ఢీకొట్టనుంది. ఈ మ్యాచ్‌లో విజేత జులై 29న జరిగే ఫైనల్లో వాషింగ్టన్ ఫ్రీడంతో అమీతుమీ తేల్చుకోనుంది.

# బంగ్లాపై ఘన విజయం.. ఫైనల్ చేరిన భారత్!

మహిళల ఆసియాకప్ 2024 టీ20 టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జోరు కొనసాగుతోంది. వరుస విజయాలతో హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా..ఫైనల్ దూసుకెళ్లింది.

శుక్రవారం బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి సెమీఫైనల్లో సంచలన బౌలింగ్‌తో టీమిండియా 10 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 80 పరుగులే చేసింది. భారత బౌలర్లలో రేణుకా సింగ్(3/10), రాధా యాదవ్(3/14) మూడేసి వికెట్లతో బంగ్లాదేశ్ పతనాన్ని శాసించారు. పూజా వస్త్రాకర్, దీప్తి శర్మ తలో వికెట్ తీసారు. బంగ్లాదేశ్ బ్యాటర్లలో కెప్టెన్ నిగర్ సుల్తానా(51 బంతుల్లో 2 ఫోర్లతో 32), షోర్నా అక్తర్(18 బంతుల్లో 2 ఫోర్లతో 19 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. అనంతరం భారత్ 11 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 83 పరుగులు చేసి సునాయస విజయాన్ని అందుకుంది.




ఓపెనర్ షెఫాలీ వర్మ(28 బంతుల్లో 2 ఫోర్లతో 26 నాటౌట్) ఆచితూచి ఆడగా.. స్మృతి మంధాన(39 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 55 నాటౌట్)అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగింది.

# ఒలింపిక్స్ ఓపెనింగ్ వేళ.. ఫ్రెంచ్ రైల్వే లైన్ల ధ్వంసం

పారిస్ : ఇవాళే పారిస్ ఒలింపిక్స్ ప్రారంభంకానున్నాయి. ఓపెనింగ్ సెర్మనీ కోసం భారీగా ఏర్పాట్లు చేశారు. అయితే అకస్మాత్తుగా ఇవాళ ఫ్రెంచ్ రైల్వే కంపెనీపై అటాక్ జరిగింది.

రైల్వే కంపెనీ ఎస్ఎన్‌సీఎఫ్‌కు చెందిన నెట్వర్క్ వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారు. రైల్వే సామాగ్రికి నిప్పు పెట్టారు. దీంతో లైనింగ్ వ్యవస్థలన్నీ కుప్పకూలాయి. పలు చోట్లు రైల్వే లైన్లను ధ్వంసం చేశారు. మరికొన్ని గంటల్లో పారిస్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుకలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ఈ అటాక్ జరిగినట్లు అంచనా వేస్తున్నారు. పారిస్‌కు పశ్చిమంలో ఉన్న అనేక హై స్పీడ్ టీజీవీ లైన్లు ప్రభావానికి లోనయ్యాయి. సిటీలోని స్టేషన్లలో ప్రయాణికుల క్యూ లైన్లు ఏర్పడ్డాయి. అనేక రైళ్లను రద్దు చేశారు. అట్లాంటిక్, నార్తర్న్, ఈస్టర్న్ హై స్పీడ్ లైన్లను ధ్వంసం చేసినట్లు ఎస్ఎన్‌సీఎఫ్ ఓ ప్రకటనలో పేర్కొన్నది.



రైల్వే వ్యవస్థపై అటాక్ వల్ల సుమారు 8 లక్షల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవేళ రైళ్లు కదిలినా.. ప్రయాణం సమయం చాలా పెరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు హెచ్చరించారు.

# పారిస్ ఒలింపిక్స్.. గూగుల్ స్పెషల్ డూడుల్

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. విశ్వక్రీడలకు మరికొన్ని గంటల్లో తెరలేవనుంది. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని సీన్ నదిలో ప్రపంచ క్రీడల ఆరంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గూగుల్ వినూత్నంగా డూడుల్ ప్రదర్శించింది. సందర్భానికి తగినట్టు తమ డిస్‌ప్లేలో ఫొటోలు, వీడియాలతో కార్టూన్ యానిమేషన్‌ను ప్రదర్శించే గూగుల్.. పారిస్ ఒలింపిక్స్‌ను కూడా తమదైన స్టైల్‌లో చూపించింది. కొన్ని పక్షులు నదిలో ఈదుతూ క్రీడలు ఆడుతున్నట్లుగా డూడుల్ రూపొందించి. దానిపై క్లిక్ చేస్తే.. పారిస్ ఒలింపిక్స్‌కు సంబంధించిన వివరాలతో కొత్త పేజ్ ఓపెన్ అవుతున్నది. విశ్వక్రీడలకు సంబంధించిన లేటెస్ట్ వార్తలు, క్రీడల షెడ్యూల్, గెలుపోటములకు సంబంధించిన వివరాలను అందిస్తున్నది. అయితే ఈ డూడుల్‌ను రూపొందించింది ఎవరనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. జూలై 26 నుంచి ఆగస్టు 11 వరకు ఈ క్రీడలు జరగనున్నాయి. ప్రతిష్ఠాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు సమయం ఆసన్నమైంది. గతానికి భిన్నంగా ఎలాంటి ఆంక్షలు, నిబంధనలకు తావు లేకుండా స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికి ప్రతీకగా పారిస్ విశ్వక్రీడల సంబరానికి వేళయైంది. దశాబ్దం తర్వాత ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిస్తున్న పారిస్..ప్రపంచ క్రీడాకారులకు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నది. కరోనా నిబంధలన నడమ జరిగిన టోక్యో(2020)కు పూర్తి భిన్నంగా సీన్ నది తీరాన విశ్వక్రీడల మహోత్సవానికి అట్టహాసంగా తెరలేవనుంది. చారిత్రక ఈఫిల్ టవర్ సాక్షిగా 10,500 మంది ప్లేయర్లు పోటీపడుతున్న ఒలింపిక్స్‌లో ఆరంభ వేడుకలు గతాన్ని తలదన్నే విధంగా చేసేందుకు పారిస్ ప్రభుత్వం నడుము బిగించింది. సుదీర్ఘమైన సీన్ నది పరివాహక ప్రాంతాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దుతూ ప్రారంభ కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. వివిధ దేశాల ప్లేయర్లకు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేసింది. తమ దేశ ఘనమైన వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతూ సాంస్కృతిక కార్యక్రమాలతో పారిస్ నగరం క్రీడాభిమానులను అలరించనుంది. ఫ్రెంచ్ ప్రముఖ థియేటర్ డైరెక్టర్ థామ్ జాలీ పారిస్ నగరాన్ని ఓపెన్ ఎయిర్ థియేటర్‌గా మారుస్తూ కార్యక్రమాల రూపకల్పన చేశారు.

'మస్కట్'గా టోపీ

ఈసారి ఒలింపిక్ మస్కట్‌గా అలరిస్తున్న 'ఫ్రీజ్' వెనుక పెద్ద కథే ఉంది. చిన్న పిల్లలు ఎంతో ఇష్టపడే క్రిస్మస్ తాత పెట్టుకునే టోపీని పోలి ఉన్న ఈ మస్కట్‌ను 'ఫ్రీజ్' అని పిలుస్తారు. ఫ్రెంచ్




సంప్రదాయంలో 'ఫ్రీజియన్ క్యాప్'కు ప్రఖ్యాత ఫ్రెంచ్ విప్లవంతో సంబంధముంది. 17వ శతాబ్దంలో చోటు చేసుకున్న ఫ్రెంచ్ విప్లవంలో ఉద్యమకారులు, ప్రజలు ఈ టోపీని స్వేచ్ఛకు చిహ్నంగా ధరించేవారట. పురాతన గ్రీకు చిత్రాలలోనూ ఈ క్యాప్ ఆనవాళ్లు కనిపిస్తాయి. 'క్రీడలు ప్రజల జీవితాలను మార్చగలవు' అనే థీమ్‌తో దీనిని రూపొందించారు.

భారత్ పోటీపడే క్రీడాంశాలు

ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, ఈక్వెస్ట్రియన్, గోల్ఫ్, హాకీ, జూడో, రోయింగ్, సెయిలింగ్, షూటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్.

టోక్యోలో 33 క్రీడాంశాలలో 339 మెడల్ ఈవెంట్స్‌ను నిర్వహించగా పారిస్‌లో 32 క్రీడాంశాలు, 329 ఈవెంట్స్ జరుగుతాయి.

1900, 1924 తర్వాత సరిగ్గా వందేండ్లకు మళ్లీ ఆ దేశం ఆతిథ్య హక్కులను దక్కించుకుంది.

# అద్భుత ప్రదర్శన.. క్వార్టర్స్‌లోకి దూసుకెళ్లిన భారత ఆర్చర్లు

పారిస్: పారిస్ ఒలింపిక్స్‌కు మరికొన్ని గంటల్లో తెరలేవనుండగా భారత ఆర్చర్లు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.

పురుషుల, మహిళల రికర్వ్ టీమ్ ఈవెంట్లలో భారత ఆర్చర్లు క్వార్టర్స్‌లోకి దూసుకెళ్లారు.

పురుషుల టీమ్‌ఈవెంట్‌లో యువ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ 681 పాయింట్లతో 4వ ర్యాంక్‌లో నిలిచాడు. కెరీర్‌లో తొలి ఒలింపిక్స్ ఆడుతున్న ఈ ఏపీ ఆర్చర్..ప్రత్యర్థులకు దీటైన



పోటీనిస్తూ కీలక పాయింట్లు ఖాతాలో వేసుకున్నాడు.

తరుణ్‌దీప్‌రాయ్(674), ప్రవీణ్ జాదవ్(658) వరుసగా 14, 39 స్థానాల్లో నిలిచారు. మరోవైపు మహిళల రికర్వ్‌లో అంకితా భక్త్ 666 పాయింట్లతో 11వ ర్యాంక్ దక్కించుకుంది. భజన్‌కౌర్(659), దీపికా కుమారి(658) వరుసగా 22, 23 స్థానాలతో క్వార్టర్స్‌కు అర్హత సాధించారు.

# అర్ధ శతకంతో చెలరేగిన మంధాన.. ఆసియా కప్ ఫైనల్లో టీమిండియా

మహిళల ఆసియా కప్‌లో జైత్రయాత్ర కొనసాగిస్తున్న భారత జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. దంబుల్లా స్టేడియంలో శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌ను చిత్తుగా ఓడించింది.

తొలుత పేసర్ రేణుకా సింగ్(3/10), రాధా యాదవ్(3/14)లు ప్రత్యర్థిని స్వల్ప స్కోర్‌కే కట్టడి చేయగా.. అనంతరం ఓపెనర్లు స్మృతి మంధానా(55 నాటౌట్), షఫాలీ వర్మ( 26 నాటౌట్)లు చితక్కొట్టారు. 11వ ఓవర్లో మంధాన హ్యాట్రిక్ ఫోర్లు బాదింది. దాంతో, హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం 10 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. తద్వారా ఏడుసార్లు చాంపియన్ అయిన టీమిండియా మరో టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచింది.

డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు సెమీస్‌లోనూ అదరగొట్టింది. మెగా టోర్నీలో హ్యాట్రిక్ విజయాలతో జోరుమీదున్న హర్మన్‌ప్రీత్ సేన బంగ్లాదేశ్‌పై పంజా విసిరింది. 89 పరుగుల ఛేదనలో ఓపెనర్లు వీరకొట్టుడు కొట్టారు. దాంతో, బంగ్లా బౌలర్లు చేష్టలుడిగిపోగా.. ఫీల్డర్లు బిక్కమొఖాలు వేశారు. అలవోకగా బౌండరీలు కొడుతున్న షఫాలీ, మంధానలను ఎలా కట్టడిచేయాలో తెలియక బంగ్లా సారథి సుల్తానా తల పట్టుకుంది.

భారత ఓపెనర్ల విధ్వంసంతో 7.1 ఓవర్లకే స్కోర్ 50కి చేరింది. ఆ తర్వాత కూడా ఈ ఇద్దరూ ఉతకడం ఆపలేదు. నహిదా అక్తర్ వేసిన 11వ ఓవర్లో మంధాన వరుసగా మూడు బౌండరీలు కొట్టింది. దాంతో, టీమిండియా 10 వికెట్ల తేడాతో విజయఢంకా మోగించింది. ఆసియా కప్‌లో ఎనిమిదో టైటిల్‌కు మరింత చేరువైంది. సంచలన స్పెల్‌తో ఆకట్టుకున్న రేణుకా సింగ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఆదివారం జరుగబోయే టైటిల్ పోరులో రెండో సెమీఫైనల్ విజేతతో



టీమిండియా తలపడనుంది.

తొలి ఓవర్లోనే వికెట్

టాస్ గెలిచిన బంగ్లాదేశ్ బ్యాటింగ్ తీసుకొని భారత్‌కు భారీ లక్ష్యం నిర్దేశించాలనుకుంది. కానీ, బంగ్లా ఆశల్ని అడియాశలు చేస్తూ తొలి ఓవర్లోనే రేణుకాసింగ్(3/10) ఓపెనర్ దిల్హారా అక్తర్(4)ను ఔట్ చేసింది. ఆ తర్వాతి ఓవర్లో ముర్షిదా ఖాటున్(6), ఇష్మ తంజిమ్(9)లను ఔట్ చేసి బంగ్లాను చావు దెబ్బ కొట్టింది. ఒకదశలో 21 పరుగులకే మూడు వికెట్లు పడగా కెప్టెన్ నిగర్ సుల్తానా(32) పట్టుదలగా ఆడింది. టీమిండియా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ స్కోర్‌బోర్డును నడిపించింది. అయితే.. స్పిన్నర్ రాధా యాదవ్(3/14) మిడిలార్డర్ బ్యాటర్లను పెవిలియన్‌కు పంపింది. దాంతో మరో ఎండ్‌లో సుల్తానకు సహకరించేవాళ్లే కరువయ్యారు. అయితే.. ఆఖర్లో షోమా అక్తర్ బ్యాట్ ఝులిపించడంతో బంగ్లా నిర్ణీత ఓవర్లో 8 వికెట్ల నష్టానికి 88 పరుగులకు పరిమితమైంది.

# ఇందూరు బిడ్డకు కఠిన సవాల్.. టోక్యో విజేతకూ పెద్ద పరీక్షే..!

విశ్వ క్రీడల్లో పతకంపై కన్నేసిన తెలంగాణ బిడ్డ నిఖత్ జరీన్ కు కఠినమైన డ్రా లభించింది. మరో మహిళా బాక్సర్ లొవ్లినా బొర్గొహెయిన్ కు కూడా తొలి బౌట్‌లోనే గట్టి ప్రత్యర్థి ఎదురువ్వనుంది. శుక్రవారం పారిస్ ఒలింపిక్స్ నిర్వాహకులు బాక్సింగ్ డ్రా విడుదల చేశారు. జూలై 27వ తేదీ శనివారం బాక్సింగ్ పోటీలు షురూ కానున్నాయి.

తొలిసారి ఒలింపిక్స్ బరిలో నిలిచిన నిఖత్(50 కేజీలు), టోక్యలో కంచు మోత మోగించిన లొవ్లినా (75 కిలోలు)లకు కష్టమైన డ్రా లభించింది. పురుషుల విభాగంలో పోటీ పడుతున్న నిషాంత్ దేవ్(71 కిలోలు), అమిత్ పంగల్ (52 కిలోలు)కు మాత్రం బై దక్కింది.

ఒలింపిక్స్ ఈవెంట్ తొలి రౌండ్‌లో ఇందూరు బిడ్డ నిఖత్ జరీన్ జర్మనీ సంచలనం కరీనా క్లొయెట్జర్‌తో తలపడనుంది. క్లొయెట్జర్‌పై జరీన్ విజయం సాధిస్తే తర్వాతి పోరులో టాప్ ర్యాంకర్ వూ యూ(చైనా) సవాల్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఒకవేళ రెండో రౌండ్ కూడా దాటితే .. క్వార్టర్స్‌లో థాయ్‌లాండ్ బాక్సర్ ఛుతామత్ రక్సాట్‌తో జరీన్ ఫైట్ చేయాల్సి ఉంటుంది.

చెమటోడ్చక తప్పదా..?



ఇక ఈశాన్య కెరటం లొవ్లీనాకు సైతం తొలి బౌట్‌లో చెమటోడ్చక తప్పని పరిస్థితి. నార్వే బాక్సర్ సున్నివా నొఫ్‌స్తాద్‌ను ఆమె ఢీ కొట్టనుంది. రెండో రౌండ్‌లో చైనా గోడ లీ ఖియాన్‌ను లొవ్లీనా దాటాల్సి ఉంటుంది. అయితే.. ఆసియా గేమ్స్‌లో భారత బాక్సర్ లీ చేతిలోనే ఓడింది. 54 కిలోల విభాగంలో పోటీ పడనున్న ప్రీతి వియత్నాం బాక్సర థి కిమ్ అన్హ్‌ను.. 57 కిలోల కేటగిరీలో జాస్మినే ఫిలిప్పీన్స్ బాక్సర్ పెటెసియో నెస్తీతో తలపడనున్నారు.

# బంగ్లాను హడలెత్తించిన రేణుక.. భారత్ లక్ష్యం..?

మహిళల ఆసియా కప్ సెమీఫైనల్లో భారత బౌలర్లు చెలరేగారు. పేసర్ రేణుకా సింగ్(3/10) విజృంభణతో బంగ్లాదేశ్ టాపార్డర్ చేతులెసింది. ఆ తర్వాత స్పిన్నర్ రాధా యాదవ్(3/14) సైతం మూడు వికెట్లతో సత్తా చాటగా ప్రత్యర్థి జట్టు స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. సహచరులంతా పెవిలియన్ బాట పట్టిన వేళ కెప్టెన్ నిగర్ సుల్తానా(32) ఒంటరి పోరాటం చేసింది. దాంతో, నిర్ణీత ఓవర్లలో బంగ్లా 8 వికెట్ల నష్టానికి 88 పరుగులు చేసిందంతే.

దంబుల్లా స్టేడియంలో టాస్ గెలిచిన బంగ్లాదేశ్ బ్యాటింగ్ తీసుకొని భారత్‌కు భారీ లక్ష్యం నిర్ధేశించాలనుకుంది. కానీ, బంగ్లా ఆశల్ని అడియాశలు చేస్తూ తొలి ఓవర్లోనే రేణుకాసింగ్ ఓపెనర్ దిల్హారా అక్తర్(6)ను ఔట్ చేసింది. ఆ తర్వాతి ఓవర్లో ముర్షిదా ఖాటున్(4), ఇష్మ తంజిమ్(8)లను ఔట్ చేసి బంగ్లాను చావు దెబ్బ కొట్టింది.


21 పరుగులకే మూడు వికెట్లు పడిన దశలో కెప్టెన్ నిగర్ సుల్తానా(32) పట్టుదలగా ఆడింది. టీమిండియా బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ



స్కోర్‌బోర్డును నడిపించింది. అయితే.. రాధా యాదవ్ తిప్పేయడంతో మరో ఎండ్‌లో నిలబడే వాళ్లే కరువయ్యారు. దాంతో, బంగ్లా వంద కూడా కొట్టలేకపోయింది. ఆఖర్లో షోమా అక్తర్ బ్యాట్ ఝులిపించడంతో బంగ్లా నిర్ణీత ఓవర్లో 8 వికెట్ల నష్టానికి 88 పరుగులకు పరిమితమైంది.

# పాకిస్థాన్‌కు మళ్లీ ఆడను.. కానీ, ఒక్క షరతు..?

పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షోయబ్ మాలిక్ పునరాగమనంపై క్లారిటీ ఇచ్చాడు. మూడేండ్లుగా పాక్ జెర్సీ వేసుకోని మాలిక్ మళ్లీ దేశం తరఫున ఆడే ఉద్దేశమే తనకు లేదని కుండబద్దలు కొట్టేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ ఆల్‌రౌండర్ పలు విషయాలు వెల్లడించాడు. తమ దేశానికి చెందిన స్పోర్ట్స్ జర్నలిస్ట్ సలీమ్ ఖలిక్‌తో మాలిక్ ఫోన్ ఇన్‌లో మాట్లాట్లాడాడు. 'చాలా ఏండ్లు దేశానికి ప్రాతినిధ్యం వహించినందుకు సంతృప్తిగా ఉన్నా. నాకు మళ్లీ పాకిస్థాన్‌కు ఆడాలనే ఆలోచన లేదు. టీ20 లీగ్స్‌లో మాత్రమే ఆడుతున్నా. ఒకవేళ టీ20 జట్టులో చాన్స్ ఇస్తే పునరాగమనంపై నిర్ణయం తీసుకుంటా. అయినా నాకు మళ్లీ దేశానికి ఆడాలని లేదు అని మాలిక్ తెలిపాడు.



వచ్చే ఏడాది సొంతగడ్డపై జరుగనున్న చాంపియన్స్ ట్రోఫీపై కూడా మాలిక్ స్పందించాడు. పాకిస్థానీలు ప్రేమగల మనుషులని, భారత జట్టును అపూర్వంగా స్వాగతిస్తారని అన్నాడు. 'దేశాల మధ్య వివాదాలు ఉంటే ప్రత్యేకంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి. అంతేతప్ప ఆటల్లోకి రాజకీయాలను తేవొద్దు. నిరుడు పాక్ జట్టు భారత్‌కు వెళ్లింది. ఇప్పుడు టీమిండియాకు పాక్‌కు వచ్చే అవకాశం వచ్చింది. నా దృష్టిలో ఇప్పుడు భారత జట్టులోని చాలామందికి పాక్‌లో ఆడిన అనుభవం లేదు. కచ్చితంగా టీమిండియా మా దేశం వస్తుందని ఆశిస్తున్నా' అని మాలిక్ వెల్లడించాడు. ఈ వెటరన్ ఆల్‌రౌండర్ పాక్ తరఫున 2021 నవంబర్‌లో చివరి మ్యాచ్ ఆడేశాడు. తన సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌లో మాలిక్ 35 టెస్టులు, 287 వన్డేలు, 124 టీ20లు ఆడాడు. జట్టులో చోటు కోల్పోయిన మాలిక్ పాకిస్థాన్ సూపర్ లీగ్, బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్, ఇతర ఇంటర్నేషనల్ లీగ్స్‌లో ఆడుతున్నాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**